సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 17 ఏప్రిల్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 174
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ చవితి మ.12.00, జ్యేష్ఠ తె.5.02 వర్జ్యం ఉ.9.08 నుంచి 10.52 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.01 నుంచి 10.50 వరకు తిరిగి మ.2.54 నుంచి 3.42 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- రెపో రేటును ఆర్బీఐ మరింత తగ్గిస్తుందనే అంచనాలు
- 309 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 119 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## సుప్రీం సీజేఐగా బీఆర్ గవాయ్



- మే 14న బాధ్యతలు స్వీకరించనున్న గవాయ్
- కేజీ బాలకృష్ణన్ తర్వాత రెండో దళితుడిగా రికార్డ్

వివరాలు-6లో

### హిందూ ట్రస్టుల్లో ముస్లింలను
# నియమిస్తారా?
### 'వక్ఫ్' కేసు విచారణలో సుప్రీం

- ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించిన న్యాయస్థానం
- సమయం కోరిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- కొన్ని నిబంధనలపై స్టే ఇవ్వనున్నట్లు తెలిపిన ధర్మాసనం


6లో

వక్ఫ్ చట్ట సవరణ కేసులో సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. వివాదాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం విచారణ జరిపింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## ఈడీని రద్దు చేయాలి

- ఆర్థిక నేరాలను దర్యాప్తు చేసేందుకు ఆదాయపు పన్ను శాఖ వంటివి ఉన్నాయని అఖిలేష్ వెల్లడి


6లో

## "బీజేపీలో ఉంటే.. పరిస్థితి వేరేలా ఉండేది"



- రాబర్ట్ వాద్రా కీలక వ్యాఖ్యలు
- రెండో రోజు ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా
- గురుగ్రామ్ భూమి కేసుకు సంబంధించి ఈడీ విచారణ
- విచారణ తర్వాత మీడియాతో మాట్లాడిన రాబర్ట్ వాద్రా
- తన కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేస్తున్నదని ఆరోపణ

వివరాలు-6లో

### భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా
# భూ భారతి

- నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- ప్రత్యేక ఫార్మాట్‌లో దరఖాస్తు
- మద్దూర్ మండలంలో ప్రారంభించనున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


3లో

భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరిన ప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందన్నారు. భూభారతి అవగాహన సదస్సులపై ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని అలాగే భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసే నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

### కాంగ్రెస్ బలం పెరుగుతుందనే
# ఈడీ వేధింపులు

- బీజేపీ అంటేనే ఈడీ, మోడీ, ఐటీ దాడులు
- సోనియా, రాహుల్ గాంధీ వెంట దేశం మొత్తం ఉంది
- దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని వేధించడం సరికాదు
- మంత్రి పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ బలం పెరుగుతుందనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి వేధింపులు అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీజేపీ అంటేనే ఈడి, మోడీ, ఐటీ దాడులు గా పని చేస్తుందన్నారు. బుధవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల తరువాత కాంగ్రెస్ బలం పెరుగుతుండడం, ప్రజల కోసం అనేక ఉద్యమాలు కార్యక్రమాలు చేస్తుండడంతో బీజేపీ మీద వ్యతిరేకత జరుగుతున్న సందర్భంలో మా అధినాయకత్వం అయిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ గార్లను నేషనల్ హెరాల్డ్‌లో ఈడి పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు.


2లో

### నేడు భూ భారతి పైలట్
## ప్రాజెక్టు ప్రారంభం

- భూముల పరిరక్షణకు తెలంగాణ భూ భారతి కీలక ముందడుగు
- రైతులకు భూమిపై హక్కులు, పారదర్శకత కోసం వినూత్న కార్యక్రమం
- భూ నిర్వహణలో సాంకేతికత, ప్రభుత్వ చొరవతో సమగ్ర పరిష్కారాలు
- ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా ఖాజీపురంలో ప్రారంభం

భూ భారతి అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం, దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం, రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం.



3లో

### తెలంగాణ ప్రభుత్వంపై
# సుప్రీం సీరియస్

- అనుమతులు లేకుండా చెట్లు ఎలా కొట్టేవేశారు
- సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ హెచ్చరిక
- తదుపరి విచారణ మే 15కు వాయిదా


2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



తాగి డ్యూటీలోనే ఉన్నా సార్, డ్రైవింగ్ చేయలేదు

### సీఎం పోలీస్
## ప్రతిష్టను పెంచారు
### పోలీసులకు అభినందనలు సీఎం


2లో

అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' ప్రకారం, కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినందున ప్రశంసించారు.

## తెలంగాణలో భారీ వర్షాలు


2లో

- ఉరుములు, మెరుపుతో వర్షాలు
- వాతవరణ కేంద్రం వెల్లడి

# సింగరేణి గని ప్రారంభం
## తెలంగాణకు గర్వకారణం : డిప్యూటీ సీఎం

- ఒడిశాలో నైని గని ప్రారంభంతో సింగరేణి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించబోతుంది
- తొమ్మిది సంవత్సరాల నిరీక్షణకు తెర, సింగరేణి గని ప్రారంభంలో కొత్త దశ
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క


2లో

ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గనిని వర్చువల్‌గా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఈ ఘట్టం సింగరేణి కంపెనీ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక గని ప్రారంభం మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్ర ప్రగతికి, గర్వానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఒడిశాలో గని ప్రారంభించటం ద్వారా సింగరేణి దేశవ్యాప్తంగా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది.

### సుప్రీం తీర్పును
# స్వాగతిస్తున్నాం

- తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా సోయి తెచ్చుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2లో

కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతోందన్నారు.

### ఐఏఎస్ స్మితా సబర్వాల్‌కు
## పోలీస్ నోటీసు
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో


2లో



# తెలంగాణలో భారీ వర్షాలు

**● ఉరుములు, మెరుపుతో వర్షాలు ● వాతవరణ కేంద్రం వెల్లడి**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరువులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు ఉరుములు, మెరువులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నిన్న నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల చక్రవాత ఆవర్తనం.. ఈ రోజు బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. అయితే ఈ వర్షం ఆగగానే.. మళ్లీ ఎండలు యథావిధిగా వచ్చేశాయి. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోవడంతో.. ప్రజలు ఓ విధమైన అసౌకర్యానికి గురవుతున్నారు. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది.

## సింగరేణి గని ప్రారంభం

# తెలంగాణకు గర్వకారణం

**● ఒడిశాలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించబోతుంది**

**● తొమ్మిది సంవత్సరాల నిరీక్షణకు తెర, సింగరేణి గని ప్రారంభంలో కొత్త దశ ● ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గనిని వర్చువల్గా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు ఇంధన శాఖా మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఈ ఘట్టం సింగరేణి కంపెనీ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక గని ప్రారంభం మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్ర ప్రగతికి, గర్వానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఒడిశాలో గని ప్రారంభించటం ద్వారా సింగరేణి దేశవ్యాప్తంగా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇది సంస్థ యొక్క గ్లోబల్ దిశగా అడుగులు వేయడంలో కీలక ఘట్టమని చెప్పారు. నైనీ గనిలో మొదటి మెట్టు వేయడం ద్వారా వాణిజ్య, పారిశ్రామిక విస్తరణకు మార్గం సున్నీత్యమవుతుందన్నారు. ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కంపెనీకి కేటాయించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయ్యాయి. కానీ వివిధ అనుమతుల కొరత కారణంగా గని ప్రారంభానికి జాప్యం జరిగింది. ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే, అనుమతులన్నింటికీ కావాల్సిన పచ్చజెండా వచ్చేలా చర్యలు తీసుకున్నాం అని భట్టి తెలిపారు. భట్టి విక్రమార్క ఈ సందర్భంగా, ఒడిశాలో ఆధ్వర్యంలో గని ఏర్పడటం ఒక అరుదైన గౌరవంగా అభివర్ణించారు. ఇది తెలంగాణ మేధావితనానికి, పరిపాలనా నైపుణ్యానికి గుర్తింపుగా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి విస్తరించడం ప్రజాపాలనలో నూతన అధ్యాయంగా పేర్కొన్నారు. ముందు తరాల కోసం, కొత్త మార్కెట్ల కోసం, సింగరేణి త్వరలో గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుంది, అని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ తత్వానికి అనుగుణంగా పరిశ్రమల ప్రోత్సాహం, కొత్త అవకాశాల సాధన లక్ష్యంగా సింగరేణి ముందుకు సాగుతోందని చెప్పారు.

## కాంగ్రెస్ బలం పెరుగుతుందనే

# ఈడీ వేధింపులు

**● బీజేపీ అంటేనే ఈడి,మోడీ ,ఐటీ దాడులు**

**● సోనియా, రాహుల్ గాంధీ వెంట దేశం మొత్తం ఉంది**

**● దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని వేధించడం సరికాదు ● మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కాంగ్రెస్ బలం పెరుగుతుందనే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి వేధింవులు అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీజేపీ అంటేనే ఈడి,మోడీ ,ఐటీ దాడులు గా పని చేస్తుందన్నారు. బుధవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల తరువాత కాంగ్రెస్ బలం పెరుగుతుండడం, ప్రజల కోసం అనేక ఉద్యమాలు కార్యక్రమాలు చేస్తుండడంతో బీజేపీ మీద వ్యతిరేకత జరుగుతున్న సందర్భంలో మా అధినాయకత్వం అయిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ గార్లను నేషనల్ హెరాల్డ్ లో ఈడి పేరుతో వేధింవులకు గురి చేస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ పై ఏమైనా ఉంటే చర్యలు తీసుకోవచ్చు కానీ వేధింవుల కొరకు మాత్రమే ఉపయోగించుకొని హర్స్మెంట్ కోసమే ప్రభుత్వ విధానం నడుస్తుంది.

**నరేంద్ర మోదీకి ఇది మంచిది కాదు :** పార్లమెంట్ లో రాహుల్ గాంధీ గారికి జవాబు చెప్పలేక దేశ వ్యాప్తంగా బీజేపీ వైఫల్యాల పట్ల కాంగ్రెస్ పోరాటాలు చేస్తుంది. మా పార్టీ ఇంకా రెట్టింపు ఉత్సాహంతో బీజేపీ వైఫల్యాల ప్రజా వ్యతిరేకత పై మా పోరాటాలు కొనసాగిస్తాం. సోనియా గాంధీ రాహుల్ గాంధీ వెంట దేశం మొత్తం ఉంది. ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని వేధిస్తే మంచిది కాదు. అంబేద్కర్ గారికి దండ వేసి నివాళులు అర్పించని పార్టీ ప్రముఖులు అంబేద్కర్ దగ్గరకు వస్తె రాజకీయం చేస్తే అంబేద్కర్ గారి మీద ప్రేమ ఎంత ఉందో తెలుసు.

అంబేద్కరిజం కి వారసులు కాంగ్రెస్ పార్టీ. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రక్షించేది కాంగ్రెస్ పార్టీ. మేము రాజ్యాంగ రక్షణ కోసం మాట్లాడుతుంటే ఓర్వలేక మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.



# ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి

**కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవంలో కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు**

సంగారెడ్డి మేటర్ న్యూస్ ప్రతినిధి....పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన కౌటిల్యా విద్యార్థులంతా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అభిలషించారు. ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్ తో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది. పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజా విధాన రూపకల్పనలో వారు పోషించే కీలక పాత్రను తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. మీరు వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, సమాజంలో అర్థవంతమైన మార్పును సృష్టించే జ్ఞానం, విలువలు, ఉద్దేశ్యాన్ని మీతో తీసుకెళ్లండి అని ఆయన ఉద్బోధించారు. సాంప్రదాయ మార్గాలను మించి ఆలోచించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహిస్తూ, ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి. విధాన వ్యవస్థాపకతను అన్వేషించండి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి. కొన్నిసార్లు మీరు ఉపరితలంపైకి ఏమి పెరుగుతుందో చూడటానికి నీటిని కదిలించాలి. త్వరగా నేర్చుకోండి, నడవండి, పరుగెత్తండి, ఎగరండి- కానీ ఎల్లప్పుడూ మీ పాదాలను స్థిరంగా ఉంచండి అని ఉద్బోధించారు.గీతం అధ్యక్షుడు, విశాఖపట్టణం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథి రామ్మోహన్ నాయుడును శ్రీభరత్ సత్కరించగా, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ సభకు పరిచయం చేశారు.ఈ ఏడాది 30 మంది విద్యార్థులకు పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇచ్చి సత్కరించారు. మాస్టర్స్ ప్రోగ్రామ్ లో అగ్రస్థానంలో నిలిచిన ఒయిషిక్ భట్టాచార్యను గీతం అధ్యక్షుడి పేరిట ఏర్పాటు చేసిన బంగారు పతకంతో సత్కరించారు. చెరుకూరి శ్రీహర్షకు యనమండ్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. రోహిత్ సింగ్ గౌతమ్ ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను గౌరవనీయమైన డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. డిగ్రీ ప్రదానోత్సవాన్ని కేఎస్ పీపీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ నిర్వహించగా, ముఖ్య అతిథి డిగ్రీలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, డిగ్రీ రికార్డులను అధికారికంగా గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజాకు అందజేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కేఎస్ పీపీ విద్యార్థి వైభవి అవస్థికి ప్రతిజ్ఞ ప్రతిని అందజేయగా, ఆమె విద్యార్థులతో బిగ్గరగా ప్రతిజ్ఞ చేయించారు. మాస్టర్స్ పట్టాను అందుకున్న విద్యార్థి షితిజ్ ఝా, 2025 తరగతి సమిష్టి ప్రయాణం, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేశారు. అధ్యాపకులు, యాజమాన్యాల అంకితభావం, మార్గదర్శకాలకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా, కేఎస్ పీపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వసుధ కట్టు వందన సమర్పణ, ఆ తరువాత జాతీయ గీతాలాపనతో ఈ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సీఎం పోలీస్ ప్రతిష్టను పెంచారు

**తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు డిజిపి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' ప్రకారం, కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినందున ప్రశంసించారు.టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించిన ఈ నివేదికలో తెలంగాణకు గొప్ప గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసుల కృషికి దక్కిన గౌరవమని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు.ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి కొనియాడారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని సి.ఎం ఆకాంక్షించారు.



## బీసీ ఉద్యమానికి మద్దతునివ్వండి : కాంగ్రెస్ ఓబీసీ జాతీయ అధ్యక్షునికి విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ చైర్మన్ అనిల్ జైహింద్ నూతనంగా బాధ్యతలు స్వీకరించి బుధవారం జాతీయ పార్టీ కార్యాలయానికి వచ్చిన వారిని కలిసి బీసీ ఆజాది ఉద్యమానికి మద్దతు కోరడం జరిగింది.

దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణ బీసీ బిల్లును అమలులోకి తీసుకురావాలని ఆ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చి రాజ్యాంగ భద్రత కల్పించాలని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత నెల పదిహేను రోజులుగా డిల్లీలో మాకాం వేసి అన్ని రాజకీయ పార్టీలను కలుస్తూ, పార్లమెంట్లోని అందరూ ఓబీసీ ఎంపీలను కలుస్తూ ఢిల్లీలో పోరాటం చేస్తున్నారు, గత 16 రోజులుగా బీసీ ఆజాది జేఏసీ నేత బత్తుల సిద్ధిశ్వర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.

ఈ క్రమంలో నేడు ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయానికి వెళ్లి నూతన ఓబీసీ విభాగ చైర్మన్ అనిల్ జైహింద్ ను కలిసి తమ పోరాటానికి మద్దతు తెలిపాలని కోరడం జరిగింది, సానుకూలంగా స్పందించిన వారు బిసి ఆజాది ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వంపై సుప్రీం సీరియస్

**● అనుమతులు లేకుండా చెట్లు ఎలా కొట్టివేశారు ● సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ హెచ్చరిక ● తదుపరి విచారణ మే 15కు వాయిదా**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ ప్రారంభమైంది. జస్టిస్ బీఆర్ గవాయ్ నేత్రత్వంలోని ద్విసభ్య ధర్మాసనం దీన్ని విచారించింది. చెట్లు కొట్టేసి ముందు అనుమతులు తీసుకున్నారా లేదా స్పష్టంగా చెప్పాలని విచారణలో జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. అయితే అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు ప్రభుత్వం తరవు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టుకు చెప్పారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. అనుమతులు తీసుకున్నారా లేదా అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసినందుకు సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ హెచ్చరించారు. జస్టిస్ గవాయ్: చీఫ్ సెక్రటరీని కఠినమైన చర్య నుంచి కాపాడాలనుకుంటే, ఆ వంద ఎకరాలను ఎలా వునరుద్ధరించాలో ఒక ప్రణాళికతో ముందుకు రావాలి. 1996 డిసెంబర్లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏమాత్రం వ్యవహరించినా చూస్తూ ఊరుకోం. మూడు రోజుల సెలవుల్లో అలా చేయడానికి అంత తొందర ఏమిటి? ఆ సెలవుల్లోనే బుల్డోజర్లు తీసుకొచ్చారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా వునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. మార్టిగేజ్ వ్యవహారం తమకు సంబంధం లేదు. పర్యావరణ అనుమతులు ఉన్నాయా లేదా. 1996 మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా. దెబ్బతిన్న పర్యావరణాన్ని ఎలా వునరుద్ధరిస్తారో అనే విషయం మాకు ప్రధానం. మిగిలిన వ్యవహారాలతో తమకు సంబంధం లేదు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. వునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం. ఈ మధ్యకాలంలో అక్కడ ఒక్క చెట్టైనా కొట్టరాదు. బుల్డోజర్లు తొలగించబడ్డాయా? అని జస్టిస్ ప్రశ్నించారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. వునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో

# రెండోసారి ఈడీ సోదాలు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః నగరంలో ఈడీ దాడులు మరోసారి కలకలం రేవుతున్నాయి. సురానా, సాయి సూర్య డెవలపర్స్ లో ఈడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ మాదాపూర్ లో సురానా గ్రూప్ ఛైర్మన్, ఎండీ డైరెక్టర్ ఇల్లలో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సునారా గ్రూప్ మూడు బ్యాంకులకు రూ. 3,986 కోట్లు ఎగ్గొట్టింది. రుణాలు తిరిగి చెల్లించకపోవడంపై సీబీఐ మూడు కేసులు నమోదు చేసింది. సురానాకు అనుబంధంగా సాయిసూర్య డెవలపర్స్ పనిచేస్తోంది. 2021 ఫిబ్రవరిలో సురానా కంపెనీలో జరిగిన ఈడీ సోదాల్లో రూ. 11 కోట్ల 62 లక్షల విలువైన బంగారం, నగదు సీజ్ చేశారు. సురానా గ్రూప్ అనుబంధ సంస్థలపై పీఎంఎల్ఏ కేసు కూడా నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు దాడులు చేశారు. సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్లో ఎన్ఫోర్స్మెంట్ డైరక్టరేట్ అధికారులు రెండోసారి సోదాలు చేస్తున్నారు. సురానా ఇండస్ట్రీస్ లిమిటెడ్, / సురానా కార్పొరేషన్ లిమిటెడ్, ఎంఎస్ సురానా పవర్ లిమిటెడ్, కంపెనీల ఇద్దరు ప్రమోటర్లు, ఇతర అనుబంధ సంస్థలపై పీఎంఎల్ఏ కింద ఈడీ కేసు నమోదు చేసింది. దీంతో కంపెనీ ఎండి దినేష్ చంద్ సురానా, విజయ్ రాజ్ సురానా, డమ్మీ డైరెక్టర్లు ఆనంద్ ప్రభాకరన్లను 2022లో ఈడీ అధికారులు అరెస్టు చేశారు. తాజాగా మరోసారి సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్లో అధికారులు సోదాలు చేస్తున్నారు. మూడు ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ. 3,986 కోట్లు సురానా గ్రూప్ కుచ్చుటోపి పెట్టింది. తీసుకున్న రుణాలు చెల్లించకపోవడంతో మొండి బకాయిలుగా కంపెనీ మారింది. బ్యాంకులకు రుణాలు చెల్లించకపోవడంపై బెంగళూర్ సీబీఐ మూడు కేసులు నమోదు చేసింది. గతంలో సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీలకు చెందిన రూ.113.32 కోట్ల విలువైన స్థిరచరాస్తులను తాత్కాలికంగా ఈడీ అధికారులు జప్తు చేశారు. తమ బంధువులు, సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఉద్యోగులను డైరెక్టర్లుగా నియమించి దినేష్ చంద్ సురానా బ్యాంకులను మోసం చేశారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు.



# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

**● తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా సోయి తెచ్చుకోవాలి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ హృదయపూర్వకంగా స్వాగతం తెలువుతోందన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను వునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమన్నారు. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం ఇదన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు హైదరాబాద్తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతమని చెప్పుకొచ్చారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా బీఆర్ఎస్ స్వాగితిస్తోందన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ తమ పార్టీ వాదనను బలపరుస్తోందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను మంత్రి వునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్గా మారారని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి, పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్‌కు

# పోలీసుల నోటీసులు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో నోటీసులు ఇచ్చారు. ఈ నెల 12న స్మితా సబర్వాల్కు గచ్చిబౌలి పోలీసులు జారీ చేసినట్లు సమాచారం. ఇన్స్టాగ్రామ్లో తప్పుడు వీడియోలు ట్యాగ్ చేసినందుకు సీనియర్ ఐఏఎస్ అధికారికి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద ఆమెకు నోటీసులు జారీ చేసినట్లు గచ్చిబౌలి పీఎస్ ఎస్హెచ్ఓ మహ్మద్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. ఇప్పటికే కంచ గచ్చిభూముల వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలుస్తున్న పోలీసులు.. తాజాగా స్మితా సబర్వాల్కు నోటీసులు జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. ఈ ఫొటో ఫేక్ ఇమేజ్గా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే సెక్షన్ 179 కింద ఆమెకు నోటీసులు జారీ చేశారు.

# సుప్రీం వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు**




తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్రావు పేర్కొన్నారు.

బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా వునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరువున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్రావు పిలువునిచ్చారు.



# రైతులకు అండగా ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః అక్కన్నపేట మండలం పంతులు తండా లో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్. పంతులు తండా లో వడగండ్ల వాన వల్ల వరి పంట కి భారీగా వడ్లు రాలిపోయి నష్టపోవడంతో రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అక్కన్నపేట మండలంలో అకాల వర్షాలకు నష్టపోయిన వివరాలు సమర్పించాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల నష్టపరిహారం ప్రకటించిందన్న మంత్రి పొన్నం ప్రభాకర్. అక్కన్నపేట మండలం పంతులు తండా లో మొన్నటి వర్షానికి వరి పంట దెబ్బతిన్నది. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయాధికారులు వచ్చి దీనిపై రిపోర్ట్ చేయడం జరిగింది. అకాల వర్షం వల్ల జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చలేరు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల చొప్పున ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉత్తర తెలంగాణ లో వడగండ్ల వాన వల్ల కూరగాయల పంటలు , వరి,మామిడి పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ శాఖ లెక్కలు తీస్తుంది. ఇది ప్రకృతి వైపరీత్యం.. భవిషత్ లో ఇబ్బంది లేకుండా అన్ని చేస్తున్నాం. ప్రభుత్వం తరువున నష్టపరిహారం ఇస్తున్నాం.

ఈ ప్రాంతమంతా గౌరవెల్లి నీళ్లు వచ్చినట్లయితే మరింత అభివృద్ధి చెందుతుంది. మండలంలో 40- 50 వేల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది..ఇప్పుడు 30 వేల ఎకరాల వరకు సాగు అవుతుంది. రైతు వేదికల ద్వారా. రైతులకు అవగాహన కల్పించి ఈ ప్రాంతంలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ వచ్చింది కాబట్టి ఆయిల్ ఫాం పెట్టాల ఆవాహన కల్పిస్తాం. కూరగాయల పెంపకానికి ప్రోత్సాహం కల్పిస్తాం. పక్కనే హన్మకొండ , సిద్దిపేట ,జనగాం , కరీంనగర్ పట్టణాలు ఉన్నాయి.

కూరగాయలు పండిస్తే ఎక్కువ లాభాలు వస్తాయి. అందుకు చైతన్యం కల్పిస్తాం. భవిష్యత్‌లో ఈ ప్రాంతమంతా వ్యవసాయ పరంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# నేడు భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

● భూముల పరిరక్షణకు తెలంగాణ భూ భారతి కీలక ముందడుగు ● రైతులకు భూమిపై హక్కులు, పారదర్శకత కోసం వినూత్న కార్యక్రమం ● భూ నిర్వహణలో సాంకేతికత, ప్రభుత్వ చొరవతో సమగ్ర పరిష్కారాలు ● ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా ఖాజీపురంలో ప్రారంభం




తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: తెలంగాణ భూ భారతి అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం, దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా స్థాపించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది. అయితే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రేపు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుదూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం.

# భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి

● నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు ● ప్రత్యేక ఫార్మాట్‌లో దరఖాస్తు

● మద్దూర్ మండలంలో ప్రారంభించనున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరిన ప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. భూభారతి అవగాహన సదస్సులపై ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని అలాగే భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసే నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో భూభారతి పైలట్ ప్రాజెక్టను తానే స్వయంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఆతర్వాత వికారాబాద్ జిల్లా పూదూరు గ్రామంలో జరిగే అవగాహన సదస్సులో పాల్గొంటానని చెప్పారు. 18వ తేదీన ములుగు జిల్లా వెంకటాపురంలో ఉద యం జరిగే రెవెన్యూ సదస్సులోనూ, తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనూ జరిగే సదస్సులో పాల్గొంటానని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలోని నారాయణ్‌పేట్ జిల్లా మ్దూర్ మండలంతోపాటు, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట్, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ఈ చట్టాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ప్రయోగాత్మకంగా భూభారతిని అమలు చేసే ఈ నాలుగు మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీరించి వాటికి రశీదులను అందిస్తామన్నారు. ఇందుకోసం ఒక ప్రత్యేక ఫార్మేట్‌లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందురోజే ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. ఎలాంటి భూసమస్యలు ఉన్నాయి, ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి ఏవిధంగా పరిష్కరించాలి, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన చర్యలు, భూభారతి పోర్ట్‌పై ప్రజా స్పందన చూసి భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూములు మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు కంప్యూటర్‌లో నమోదు చేసి ఆయా సంబంధిత అధికారులకు పంపించ డం జరుగుతుందన్నారు.

ఒకవైపు నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులకు సంబంధించి కలెక్టర్లు ప్రతిరోజూ ప్రతి మండలంలో రెండు కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్ తదితర అధికారులతో బృందాలుగా ఏర్పడి సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులు పూర్తయిన తర్వాత ఆ నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్‌లోని అన్ని మండలలాల్లో నిర్వహిస్తామని వెల్లడించారు.

## సినీనటి జయసుధ చైర్మన్‌గా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం

● వ్యక్తిగత క్యాటగిరిలో 1172 నామినేషన్స్ ● చలన చిత్రాలు, డాక్యుమెంటరి, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 నామినేషన్స్ ● ఈ నెల 21 నుండి స్క్రీనింగ్ చేయనున్న జ్యూరీ సభ్యులు



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ కు అందిన నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని జ్యూరీ సభ్యులకు ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు కోరారు. మంగళవారం ఎఫ్ డి సి సమావేశ మందిరంలో జ్యూరీ చైర్మన్ సినీనటి జయసుధ అధ్యక్షతన గద్దర్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం జరిగింది. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయ నున్న ట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు. జ్యూరిలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. 14 ఏండ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డ్స్ ను ఇస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదని చెప్పారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్. హరీష్ మాట్లాడుతూ సినీ నటి జయసుధ చైర్మన్ గా 15 మందితో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గద్దర్ అవార్డ్స్ కు అన్ని కేటగిరీ లకు కలిపి 1,248 నామినేషన్లు అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ఈ గద్దర్ అవార్డ్స్ లకు గాను వివిధ క్యాటగిరిల ఎంట్రీ లకు గాను వచ్చిన నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ గురించి సభ్యులు చర్చించారు. ఈ పురస్కారాలకు వ్యక్తిగత క్యాటగిరి లో 1172, ఫీచర్ ఫిలిం, బాలల చిత్రాలు, డెబిట్ చిత్రాలు, డాక్యుమెంటరీ/ లఘుచిత్రాలు, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 దరఖాస్తులు వచ్చినట్టు జ్యూరి తెలిపింది.

## పవన్ పూర్తిగా బీజేపీ జెండా మోస్తున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం అయిన తర్వాత పవన్ కళ్యాణ్ పూర్తిగా మారిపోయారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ పూర్తిగా బీజేపీ ఎజెండా మోస్తున్నారని ఆరోపించారు. కాషాయ బట్టలు కట్టుకుని, నుదుటిన బొట్టు పెట్టుకుని పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారంటూ సీపీఐ రామకృష్ణ ఆరోపించారు. సనాతన ధర్మం పాటించే వ్యక్తిగా చెప్పుకునేందుకు క్రిస్టియన్ అయిన భార్యకు తిరుమలలో గుండు చేయించారని.. అంత అవసరమా అని రామకృష్ణ ప్రశ్నించారు. వక్ఫ్ చట్టంపైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీరుపైనా రామకృష్ణ విమర్శలు గుప్పించారు, మరోవైపు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా ఇటీవల తిరుమలను సందర్శించిన సంగతి తెలిసిందే. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో తనయుడు మార్క్ శంకర్ సురక్షితంగా బయటపడిన నేపథ్యంలో.. అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తలనీలాలు సమర్పించిన పవన్ కళ్యాణ్ సతీమణి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తిరుమలలో నిత్యాన్నదానం కోసం అన్నా లెజినోవా రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఒక పూట అన్న ప్రసాదం వితరణకు అయ్యే 17 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఇక క్రిస్టియన్ అయిన అన్నా లెజినోవా.. టీటీడీ అధికారులకు డిక్లరేషన్ అందించి.. శ్రీవారిని దర్శించుకున్నారు. అయితే అన్నా లెజినోవా తలనీలాల సమర్పణపై సోషల్ మీడియాలో పెద్ద చర్చ జరుగుతోంది. పవన్ కళ్యాణ్ క్రిస్టియన్ అయిన తన భార్య చేత తలనీలాలు సమర్పింపజేశారంటూ కొంతమంది నెటిజనం విమర్శిస్తున్నారు. ఈ క్రమంలోనే సీపీఐ రామకృష్ణ అన్నా లెజినోవా తలనీలాల సమర్పణపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు సింగపూర్‌లో జరిగిన ప్రమాదంలో మార్క్ శంకర్, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి.

## ఏపీ నుంచి హజ్ కు 1630 మంది యాత్రికులు 29 నుండి ప్రయాణాలు ప్రారంభం

● ప్రభుత్వం తరఫున ప్రత్యేక వసతి ఏర్పాట్లు

● రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హజ్ -2025 యాత్ర కు ఆంధ్రప్రదేశ్ నుండి యాత్రికుల ప్రయాణాలు ఈనెల 29వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో హజ్ యాత్ర ప్రయాణాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 1630 మంది ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు.

ఇందులో 1170 మంది యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుతున్నారని తెలిపారు. వివిధ దశల్లో హజ్ యాత్ర ప్రయాణ ప్రణాళిక ఖరారు అయిందని తెలిపారు. ఇందులో భాగంగామొదటి విడతలోమొత్తం 236 మంది ఈనెల 29వ తేదీ నుండి మే 11 తేదీ వరకు హైదరాబాద్ నుండి మదీనా మునవ్వరాకు బయలుదేరుతారని పేర్కొన్నారు.రెండవ విడతలో 934 మంది మే 19 వ తేదీ నుండి 27 తేదీ వరకు హైదరాబాద్ నుండి జెడ్డా కు యాత్రికులు బయలుదేరనున్నట్లు వెల్లడించారు.అలాగే బెంగళూరు ఎంబార్కేషన్ నుండి 452 మంది హజ్ యాత్రికులు ఈ నెల 30 తేదీ నుండి మే 15 వ తేదీ వరకు బెంగళూరు నుండి మదీనా మునవ్వరాకు బయలుదేరుతారని తెలిపారు.హైదరాబాద్ ఎంబార్కేషన్, బెంగళూరు ఎంబార్కేషన్ ల నుండి హజ్ యాత్ర కు బయలుదేరుతున్న ఆంధ్రప్రదేశ్ హజ్ యత్రికులకు వసతీ సౌకర్యాలు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు.

## ఇండియాలోనే అతి పొడవైన రవాణా సొరంగం రిషికేశ్ - కర్ణప్రయాగ్

ప్రాజెక్ట్ సొరంగం బ్రేకింగ్ వేడుకకు విచ్చేసిన కేంద్ర రైల్వే, సమాచార ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి, పార్లమెంటు సభ్యులు అనిల్ బలోనో జీ



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: ప్రస్తుతం ఉధంపూర్ శ్రీనగర్ బారాముల్లా రైల్ లింక్ లోని కాత్రా-బనిహాల్ సెక్షన్‌లోని ఖారీ, సుంబర్ స్టేషన్ల మధ్య 12.75 కి.మీ. రైలు సొరంగం, మనాలి-లేహ్ హైవేలో అతి పొడవైన రోడ్డు సొరంగంగా పరిగణించబడుతుంది. ఈ ప్రాజెక్టు విశిష్టతలు పరిశీలిస్తే 12 స్టేషన్లు, 19 ప్రధాన వంతెనలు, 38 చిన్న వంతెనలు, ప్రాజెక్ట్ మొత్తం పొడవు 125.20 ఇందులో 83% సొరంగం (104 కి.మీ) 14.72% ఓపెన్ కటింగ్ ఎంబాంక్‌మెంట్‌లు (18.4 కి.మీ) 2.21%. ముఖ్యమైన వంతెనలు (3.07 కి.మీ) ప్రధాన సొరంగం యొక్క మొత్తం పొడవు 104 కి.మీ, సొరంగం సంఖ్య 16, ప్రాజెక్ట్ యొక్క మొత్తం సొరంగం పొడవు 213.57 కి.మీ (16 104 కి.మీ. ప్రధాన సొరంగం, 97.72 కి.మీ 12 **ఎస్కేప్ టన్నెల్, 7.05 కి.మీ క్రాస్ పాసేజ్)** : పొడవైన సొరంగం 14.58,వంతెన పొడవు అర కి.మీ. శ్రీనగర్ వంతెన నం 09 వంతెన ఎత్తు 46.9 మీ గౌచర్ వంతెన 15 పొడవైన స్పాన్ వంతెన 125 మీ దేవ్‌ప్రయాగ్ వంతెన 06 సొరంగం కి.మీ 6.00 దాటి, అమరిక సొరంగాలు. 16 సొరంగాలను 10 ప్యాకేజీలుగా విభజించారు. డి. డి పి. ఏం. సి కాంట్రాక్టులు అన్ని ప్యాకేజీలలో డిజైన్ పనిని పూర్తి చేశాయి. అన్ని సొరంగాల టన్నెలింగ్ పనులు ఒకేసారి ప్రారంభమయ్యాయి. ప్రస్తుత టన్నెలింగ్ పురోగతి (ప్రధాన సొరంగం, ఎస్కేప్ టన్నెల్, అడిట్స్ (క్రాస్ పాసేజ్‌తో సహా) మొత్తం 213 కి.మీ పరిధిలో 195 కి.మీ. ఉంది. పొడవైన సొరంగాలను త్వరగా పూర్తి చేయడానికి వీలుగా సొరంగం తవ్వకం యొక్క అదనపు పని ముఖాలను సృష్టించడానికి వివిధ సొరంగాలలో ఎనిమిది అడిట్‌లను గుర్తించారు, ప్రధాన సొరంగ పనులు ప్రారంభానికి ముందే పూర్తయ్యాయి. రైల్వే వంతెనలు మొత్తం 19 ప్రధాన వంతెనలు, 5 ముఖ్యమైన, 38 చిన్న వంతెనలు. ముఖ్యమైన వంతెనలు గంగా జీపై 1, చంద్రభా జీపై 1 మరియు అలకనంద జీపై 3,19 ప్రధాన వంతెనలలో 08 ప్రధాన వంతెనలు పూర్తయ్యాయి. చంద్రభా జీపై ఒకటి, అలకనంద జీపై రెండు ముఖ్యమైన వంతెనలు పూర్తయ్యాయి. రిషికేశ్ వద్ద ఎన్‌హెచ్/ఎస్‌హెచ్ పై ఒక ఆర్‌ఓబీ, ఒక ఆర్‌యుబి పూర్తయ్యాయి. గౌచర్, శ్రీనగర్ శివాయ్ వద్ద పని ప్రదేశాలకు ప్రాప్యత కోసం 03 ప్రధాన రోడ్డు వంతెనలు పూర్తయ్యాయి. మిగిలిన ముఖ్యమైన ప్రధాన వంతెనల (11 సంఖ్యలు) పనులు పురోగతిలో ఉన్నాయి. కమీషనింగ్ లక్ష్యాలు వీరభద్ర – యోగ్ నగరి రిషికేశ్ విభాగం 20.03.2020న ప్రారంభించబడింది. ఈ ప్రాజెక్టులోని సొరంగం పనులు 2026-27 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ట్రాక్ పనులు, ఎలక్ట్రికల్, పనులు ప్రణాళిక చేయబడ్డాయి. త్వరలో ప్రారంభం కానున్నాయి.

## వేసవి కాలం దృష్ట్యా నీటివసతి, అగ్ని మాపక భద్రతా జాగ్రత్తలపై ముందస్తు చర్యలు

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ రాబోయే వేసవి కాలం, రైలు కార్యకలాపాల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ , వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్‌లు అనగా సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి. ఆర్. ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.రాబోయే వేసవి కాలం దృష్ట్యా రైలు కోచ్‌లకు తగినంత నీరు సరఫరా చేయడానికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అరుణ్ కుమార్ జైన్ అన్ని డివిజన్లకు సూచించారు. ఏ రైలు కూడా కోచ్‌లకు నీటి ని నింపే స్టేషన్ల నుండి నీరు లేకుండా లేదా తగినంత నీరు లేకుండా బయలుదేరకూడదని ఆయన అధికారులను ఆదేశించారు. నీటి నింపడం, నీటి సంబంధిత సమస్యలను పర్యవేక్షించడానికి ప్రత్యేక సిబ్బంది బృందాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. పంపులు / పైపింగ్ వ్యవస్థ వంటి నీటి సరఫరా వ్యవస్థను సరిగ్గా నిర్వహించాలని, అత్యవసర పరిస్థితుల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైనట్లైతే అధిగమించడానికి ముందుగానే నీటి వనరుల లభ్యతను తనిఖీ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మార్గమధ్యలో స్టేషన్లలోని ప్రయాణీకులందరికీ తగినంత నీటి సరఫరా ఉండేలా సహాయాన్ని అందించడానికి ఎన్. జి. ఓలతో సమన్వయం చేసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు.. అవసరమైతే నీటి సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వాలు / జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులను సూచించారు.వేసవిలో రైళ్లు / రైల్వే ప్రాంగణాలలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి అగ్నిమాపక భద్రతా ఆడిట్‌లు, పరికరాల నిర్వహణ మొదలైన అన్ని అగ్నిమాపక భద్రతా జాగ్రత్తలను పాటించాలని జనరల్ మేనేజర్ ఆదేశించారు.రైలు కార్యకలాపాల సజావుగా నడపడంపై జనరల్ మేనేజర్ వివరణాత్మక సమీక్ష కూడా నిర్వహించారు. భద్రత, సమయపాలన లోడింగ్ రైల్వేలకు మూడు కీలక అంశాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. రైళ్లలో జాప్యాలను పరిశీలించి, వాటిని సరిదిద్దాలని, తద్వారా రైలు కార్యకలాపాల సమయపాలనను మరింత మెరుగుపరచాలని ఆయన విభాగాలను ఆదేశించారు. జోన్ అంతటా జరుగుతున్న వివిధ భద్రతా డ్రైవ్‌ల స్థితిని జనరల్ మేనేజర్ సమీక్షించారు. రైళ్లు సజావుగా నడిచేలా అన్ని మార్గదర్శకాలను పాటించాలని, అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు.డా.బి.ఆర్. అంబేద్కర్ 134 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఈరోజు అనగా, ఏప్రిల్ 15 2025 న దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం, సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ ర్వాల్ దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ప్రధాన అధిపతులు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది, ఎస్.సి.ఎస్.టి; ఓ.బీ.సీ సంఘాల నుండి, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నుండి సీనియర్ నాయకులు కూడా పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే రైల్వే జనరల్ అరుణ్ కుమార్ జైన్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారతీయులను విద్య, సామాజిక సంస్కరణల ద్వారా వారిలోని పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం, ప్రేరేపించడం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్పతనమని పేర్కొన్నారు. భారతీయులందరూ కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా డాక్టర్ అంబేద్కర్ గొప్ప వారసత్వానికి లబ్ధిదారులని ఆయన పేర్కొన్నారు. డా.అంబేద్కర్ తన వ్యక్తిగత కుటుంబం సమస్యలు, తన యొక్క ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా తుది శ్వాస వరకు అణగారిన వారి అభ్యున్నతి, సమాజంలో సమానత్వం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని ఆయన అన్నారు. జనరల్ మేనేజర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ డా.అంబేద్కర్ కేవలం విద్యావేత్త మాత్రమే కాకుండా, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్త ,మహిళలు మరియు కార్మిక హక్కుల కోసం పోరాడేవారని తెలియజేశారు . సామాజిక-ఆర్థిక స్థితిగతులు, ఇతర అంశాలతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడిని స్వశక్తుడిని, శక్తివంతుడిగా నిలిపేందుకు దీర్ఘకాల దృష్టితో రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనకు అందించారని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు మనం ఆ గొప్ప నాయకుని జన్మ దినాన్ని జరుపుకుంటున్న సంధర్భముగా మన నిబద్ధతను పునర్ సమీక్షించుకోవాలని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిజమైన స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు.

తోటి భారతీయుడిని సమానత్వం మరియు గౌరవ భావంతో చూడాలనే విషయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క భోదనలను ప్రతి ఒక్కరూ సమాజంలోని పిల్లలందరికి బోధించాలని, మన కార్యాలయంలోనే కాకుండా మన ఇళ్లలో కూడా ప్రతి ఒక్కరినీ సమానత్వంతో గౌరవించాలని ఆయన అన్నారు. ఆ మహానుభావుడిని గౌరవిద్దాం, ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో భారతదేశంలో సామాజిక న్యాయం అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలకు జనరల్ మేనేజర్ అవార్డులను అందజేశారు. అంతకుముందు, దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఎస్.సి.ఎస్.టి; ఓ.బీ.సీ, గుర్తింపు రైల్వే ట్రేడ్ యూనియన్ నాయకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పట్ల, తమ అభిప్రాయాలను వెల్లడించారు.

Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300,
Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

**కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిల నుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 22.04.2025,10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.**

**2వ వేలం తేదీ : 28.04.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-4-249/154,/D, D1,E మరియు F, శివసాయి కాంప్లెక్స్, కుడకుడ రోడ్, సూర్యాపేట, 508213 (సూర్యాపేట జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హుజూర్ నగర్(TE)(4788)- MSL- 6866, నేరేడుచర్ల(TE)(4479)- MSL- 15478, సూర్యాపేట - చర్చ్ రోడ్(5001)- MSL- 7028, 6826, 6903, సూర్యాపేట - నల్లాల బావి రోడ్డు(3517)- MSL- 40803, 42156, 39052, 40305, 42155, 41367,

**2వ వేలం తేదీ : 29.04.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కేసముద్రం(TE)(5015)- MSL- 9550, మహబూబాబాద్ - బస్ స్టాండ్ రోడ్(4885)- MSL- 13786, 10778, 11418, 11316,

**2వ వేలం తేదీ : 28.04.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-8-301/1, బస్టాండ్ దగ్గర, భోంగీర్ 508 116, వరంగల్, తెలంగాణ, 508116 (యాదాద్రి భువనగిరి జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అలైర్(TE)(5159)- MSL- 2687,

**2వ వేలం తేదీ : 26.04.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-7-152 నుండి 158 వరకు, మొదటి అంతస్తు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్-506002 (వరంగల్ జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హనంకొండ-ఏనుగులగడ్డ(2469)- MSL- 45031, 49035, 48129, SRS- 1076, MHL- 8471, నర్సంపేట్(AP)(3997)- MSL- 20287, పర్కల్(AP)(3371)- MSL- 28141, 28119, 27738,

**2వ వేలం తేదీ : 28.04.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, మొదటి అంతస్తు, హైదరాబాద్ మెయిన్ రోడ్, స్టేషన్ ఘన్‌పూర్ - జంగోన్, తెలంగాణ -506143 (జంగోన్ జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- స్టేషన్ ఘన్పూర్-(AP)(2860)- MSL- 24304,

**2వ వేలం తేదీ : 26.04.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 317/A-మెయిన్ రోడ్, బస్టాండ్ దగ్గర, భూపాలపల్లి-506169 (భూపాలపల్లి జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కాటారం(TE)(5231)- MSL- 1670,

**2వ వేలం తేదీ : 25.04.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-94, మస్జిద్ చరస్తా, పెద్దపల్లి,505172 (పెద్దపల్లి జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పెద్దపల్లి(AP)(4005)- MSL- 19482,

**2వ వేలం తేదీ : 25.04.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్తు, దగ్గర. తనిఖీ బంగ్లా, N.H రోడ్ నెం.7, మంచిర్యాల్-504208 (మంచెరియల్ జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- మంచిర్యాల్-ఇన్స్పెక్షన్ బంగ్లా(3594)- MSL- 28061,

**2వ వేలం తేదీ : 29.04.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No 6-4-88,1వ అంతస్తు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అశ్వరావుపేట(AP)(3279)- MSL- 10367,

**2వ వేలం తేదీ : 25.04.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం: 3-1-879 నుండి 884 వరకు, మొదటి అంతస్తు, C.V.R.N రోడ్, కరీం నగర్-505001 (కరీం నగర్ జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కోతిరాంపూర్(TE)(4709)- MSL- 9413, 10311, 8905,

**2వ వేలం తేదీ : 29.04.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162 మొదటి అంతస్తు, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్ ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- మధిర(AP)(2311)- MSL- 18126, వైర(TE)(4751)- MSL- 6254, 6474, 6466, 6037, MHL- 2325, వైరా రోడ్ - ఖమ్మం(4265)- MSL- 20826, 21301, 20003, ఖమ్మం-ముస్తఫా నగర్(3638)- MSL- 17246,

గమనిక:- వేలం వేసే తేదీ (22.04.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టి సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : వరంగల్
Date : 16.04.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# సంపాదకీయం

editpage@suryaa.com

## చైనాపై అస్త్రం అమెరికాకే బూమరాంగ్ ?

చైనా 2025 ఏప్రిల్ 10 నుండి అమెరికాకు గ్యాలియం, జర్మేనియం, యాంటిమనీ వంటి అరుదైన ఖనిజాల ఎగుమతులను నిషేధించింది. ఈ ఖనిజాలు అధిక-బ్యాండ్ మెమరీ చిప్స్, ఎల్ఈడీలు, లేజర్లు, మరియు మాగ్నెట్స్ వంటి ఉత్పత్తుల తయారీలో కీలకమైనవి. అమెరికా ఈ ఖనిజాలను స్వదేశంలో ఉత్పత్తి చేయకపోవడం వల్ల, ఈ నిషేధం వల్ల ఆర్థిక నష్టం 3 బిలియన్ డాలర్ దాటే అవకాశం ఉంది .అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై 145% వరకు టారిఫ్ విధించారు. ఈ చర్యలు చైనాకు వ్యతిరేకంగా తీసుకున్నప్పటికీ, అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఈ నిర్ణయాలు మాత్రం ప్రతికూల ప్రభావాలు చూపించాయి.

ట్రంప్ సుంకాలకు ప్రతిచర్యగా చైనా ఈ అరుదైన భూమి ఖనిజాల (రేర్ ఎర్త్ మెటల్స్) ఎగుమతులపై నిషేధం విధించింది. ఆయుధాలు,కంప్యూటర్ చిప్స్,ఎలక్ట్రిక్ కార్స్ వంటి వాటిల్లో ఉపయోగించే ఈ ఖనిజాలు అమెరికాకు ఎంతో ముఖ్యమైనవి. రేర్ ఎర్త్ మెటల్స్ లో అధిక శాతం ఉత్పత్తి చేసే చైనా దేశ సహకారం లేకపోతే అమెరికా వీటిని ఉత్పత్తి చేసే దశలో అయితే లేదని ఇప్పటికే ఎందరో నిపుణులు విశ్లేషించారు.

ఇప్పటికే దాదాపు మూడు నెలలుగా అమెరికా–చైనా మధ్య సాగుతున్న వాణిజ్య యుద్ధంలో చివరకు చైనా తన ఆధిపత్యం ఉన్న పావులను కదిపింది. ఈ అరుదైన భూమి ఖనిజాల ప్రాముఖ్యత ఈ మధ్య ఎక్కువ వినిపిస్తూ వస్తుంది. కంప్యూటర్ల యుగంగా ప్రపంచం మారిపోతూ ఉండటమే దీనికి ప్రధాన కారణం. మన స్మార్ట్ ఫోన్లలో వైబ్రేషన్ యూనిట్ లో డిస్ప్రోసియం,టెర్బియం లాంటి ఖనిజాలు వాడతారు. ఇక విద్యుత్తు వాహనాలలో నియోడిమం వాడతారు. సెమి కండక్టర్ చిప్స్ లో ,జెట్ ఇంజన్లలో టంగ్ స్టెన్ వాడతారు. దాదాపుగా ఇందులో అన్ని చైనా నుండే దిగుమతి అవుతాయి. అందుకే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన యాపిల్,టెస్లా లాంటి కంపెనీలు సైతం వాటి కోసం చైనాని ఆశ్రయిస్తున్నాయి. ఈ ఖనిజాల ఆదిపత్యాన్ని తనకు అనుకూలంగా చైనా ప్రత్యర్థి దేశాల మీద ప్రయోగిస్తూనే ఉంది. గత రెండేళ్ల నుండి బీజింగ్ జర్మేనియం ,గ్రాఫైట్ ,గాలియం లాంటి ఖనిజాల దిగుమతులపై కొంతమేరకు నియంత్రణలు విధిస్తూనే ఉంది.

ఈ వాణిజ్య యుద్ధం, రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను దెబ్బతీసింది. అమెరికా ఆర్థిక వృద్ధి మందగించింది, వ్యాపార పెట్టుబడులు తగ్గాయి, మరియు ఉద్యోగ అవకాశాలు తగ్గాయి. ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలు పెరగడంతో, అమెరికా వాణిజ్య లోటు పెరిగింది .

అమెరికా, స్వదేశంలో అరుదైన ఖనిజాల ఉత్పత్తిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఉదాహరణకు, ఎంపి మెటీరియల్స్ సంస్థకు 35 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది . అదనంగా, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను పెంచేందుకు ప్రయత్నిస్తోంది.

అయితే చైనా ఈ విధానాన్ని ఎలా అమలు చేస్తుందనేది ఇంకా తెలియాల్సి ఉంది. అయినప్పటికీ, సోమవారం విడుదలైన సి యస్ ఐ యస్ నివేదిక ప్రకారం, లైసెన్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసే వరకు చైనా నుంచి ఎగుమతులు తాత్కాలికంగా నిలిపివేయబడే అవకాశం ఉంది. ఇది అమెరికాలోని కొన్ని సంస్థలకు సరఫరా లోపాలను కలిగించే ప్రమాదం ఉంది.ఈ వారం ప్రారంభంలో న్యూయార్క్ టైమ్స్ నివేదించిన ప్రకారం, చైనా అరుదైన భూమి మూలకాల ఎగుమతులపై తాత్కాలిక విరామం ఇప్పటికే ప్రారంభమైందని పేర్కొంది.

చైనా, ఈ అరుదైన మూలకాల ఎగుమతులపై నియంత్రణలతో పాటు, 16 అమెరికన్ సంస్థలను అందులో రక్షణ మరియు విమానోద్యోగ రంగానికి చెందినవే ఎక్కువగా ఉన్నాయి , తన ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చింది. ఈ జాబితాలో చేర్చిన సంస్థలు "ద్యూయల్-యూజ్ గూడ్స్" (సైనిక మరియు పౌర వినియోగం రెండింటికీ ఉపయోగపడే వస్తువులు), మాదిరిగానే అరుదైన మూలకాల సరఫరాను స్వీకరించలేరు. 2024 నేషనల్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ స్ట్రాటజీలో, అమెరికా రక్షణ శాఖ 2027 నాటికి అరుదైన భూమి మూలకాలపై పూర్తిగా స్వావలంబన కలిగి ఉండే సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.సి యస్ ఐ యస్ సేకరించిన డేటా ప్రకారం, 2020 నుంచి ఇప్పటివరకు, అమెరికా రక్షణ శాఖ 439 మిలియన్ డాలర్లకు కు పైగా స్వదేశీ సరఫరా వ్యవస్థ మరియు ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల అభివృద్ధికి కేటాయించింది.అయినప్పటికీ, ఈ కేంద్రాలు పూర్తిగా పనిచేసేలోపు, వాటి ఉత్పత్తి సామర్థ్యం చైనా స్థాయికి చాలా తక్కువగా ఉండబోతుందని, తద్వారా అమెరికా ఇంకా స్వతంత్ర సరఫరా లక్ష్యానికి చాలాదూరంగా ఉంటుందని సి యస్ ఐ యస్ హెచ్చరిస్తోంది.

చైనాను ఆర్థికంగా వెనక్కి నెట్టడానికి ట్రంప్ అధికారంలోకి రాగానే ప్రతీకార సుంకాలను విధించడం మొదలుపెట్టాడు. అయితే ఈ వ్యూహంలో పూర్తిగా అమెరికాకు ఎదురుదెబ్బే తగిలింది. ముఖ్యంగా అరుదైన ఖనిజాల విషయంలో చైనా వద్ద ఉన్న ఆధిపత్యం, అమెరికా టెక్నాలజీ, రక్షణ, వాణిజ్య రంగాలపై విపరీత ప్రభావం చూపింది.ఈ ఖనిజాలు అత్యంత విలువైన మూలకాలు. ఇవి విద్యుత్ వాహనాలు, స్మార్ట్ఫోన్లు, మైక్రోచిప్స్, మిసైల్ వ్యవస్థలు, సబ్మెరైన్లు, డ్రోన్లు, రాడార్లలో కీలకంగా పనిచేస్తాయి. కానీ ప్రపంచంలోని ఈ మూలకాలలో దాదాపు 80%కి పైగా చైనా తవ్వి, ప్రాసెస్ చేస్తోంది. అమెరికా, చైనాపై టారిఫ్ విధించిన వెంటనే, చైనా ఈ అరుదైన మూలకాల ఎగుమతులపై నియంత్రణలు విధించడం ప్రారంభించింది. ఇది నేరుగా అమెరికన్ కంపెనీల సరఫరా గొలుసును నాశనం చేసింది.

అమెరికాలో ప్రస్తుతం అరుదైన భూముల తవ్వకాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నా, అవి ఇప్పుడే ఫలించడానికి ఎక్కువ సమయం పడుతుంది. మౌలిక వసతుల కొరత, నైపుణ్యం లోపం, పెట్టుబడుల కొరత వంటి సమస్యలు ఈ రంగాన్ని వేధిస్తున్నాయి. అమెరికా డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్ 2027 నాటికి పూర్తి స్వదేశీయ అరుదైన మూలకాల సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా, ఇది సాధ్యం కావడానికి ఇంకా ఏళ్ల సమయం అవసరం.

ఇక చైనా చూపించిన వ్యూహాత్మక స్పందన మరింత గంభీరంగా ఉంది. ఎగుమతులపై నియంత్రణలు విధించడం మాత్రమే కాదు, అరుదైన మూలకాల వివరాలు సేకరించి, లక్ష్యంగా అమెరికన్ రక్షణ కంపెనీలను టార్గెట్ చేయగల అవకాశాన్ని తక్కువ అంచనా వేయలేం. ఉదాహరణకు, లాకీడ్ మార్టిన్ వంటి సంస్థలు మిసైల్, ఫైటర్ జెట్ తయారీలో అరుదైన భూములపై ఆధారపడతాయి. ఈ సంస్థలపై భవిష్యత్తులో నిషేధాలు విధించడమూ సాధ్యమే.

ట్రంప్ విధించిన టారిఫ్ లు అమెరికా పరిశ్రమల మౌలిక నిర్మాణాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఉన్నా, వాటి పరిణామాలు వ్యతిరేకంగా మారాయి. ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన ఉక్కు, అల్యూమినియం వంటి పదార్థాలపై కూడా టారిఫ్ విధించడంతో, స్వదేశీ అభివృద్ధి కి ఆటంకం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో మైనింగ్ ప్రాజెక్టులు ప్రారంభించాలంటే అధిక వ్యయభారం, తక్కువ ప్రయోజనం అనే సంక్షోభం ఎదురవుతోంది.

ఇక గ్రీన్లాండ్ వంటి ప్రదేశాల్లో అరుదైన మూలకాల కోసం పరిశోధన చేయడం, పెట్టుబడులు పెట్టడం జరిగినా, అక్కడ తవ్వకాలకి ఎప్పటికప్పుడు నూతన సవాళ్లు ఎదురవుతున్నాయి. వాతావరణ ప్రతికూలత, మౌలిక వసతుల కొరత వంటి అంశాలు గ్రీన్లాండ్ను తాత్కాలికంగా ఉపయోగపడనివ్వడం లేదు.

అంతర్జాతీయంగా, చైనా తన అరుదైన మూలకాల ఆధిపత్యాన్ని వ్యూహాత్మకంగా వాడుకుంటోంది. 2010లో జపాన్తో ఉద్రిక్తతల సమయంలో అరుదైన భూముల ఎగుమతులను నిలిపివేయడం, ఇప్పుడు అమెరికా పట్ల అదే విధానాన్ని వ్యవహరించడం ఇందుకు నిదర్శనం. ఈ రంగంలో చైనా ఆధిపత్యం అంతగా పెరిగిపోయింది కాబట్టి, అమెరికా పట్ల మాత్రమే కాదు, ఏ దేశం పట్లైనా దీన్ని రాజకీయ ఆయుధంగా వాడగలదు.

మరోవైపు, అమెరికాలో మైనింగ్ ఇంజినీరింగ్ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండటంతో, నిపుణుల కొరత ఏర్పడుతోంది. దీన్ని బట్టి చూస్తే, అమెరికా అరుదైన మూలకాల సరఫరాలో స్వావలంబన దేశంగా మారేందుకు గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది.ఇక ట్రంప్ విధించిన టారిఫ్ వల్ల అమెరికా పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచలేకపోవడం, కీలక పదార్థాలపై అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి రావడం వల్ల, ఈ టారిఫ్ లు చైనాపై కాకుండా, అమెరికాపైనే ప్రభావం చూపించాయి. ముఖ్యంగా టెక్ రంగంలో, యుద్ధ సాంకేతికతలో, ఉత్పత్తుల గుణాత్మకతలో అమెరికా వెనుకబడే ప్రమాదం ఉన్నది.ఈ పరిస్థితిని బట్టి చూస్తే, చైనా సులభంగానే అమెరికాను వ్యూహాత్మకంగా వెనుకకు నెట్టడంలో విజయవంతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి . ఇక నుంచి అమెరికా తీసుకోవాల్సిన నిర్ణయాలు వ్యూహాత్మకంగా ఉండాలి, లేదంటే అది ముఖ్యమైన సూపర్ పవర్ స్థాయిని కోల్పోయే ప్రమాదం ఉంది.

# సోనియా,రాహుల్ లకు బిగుసుకుంటున్న హెరాల్డ్ ఉచ్చు!



- ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ
- శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా అనేక మంది పేర్లు
- నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తులను దుర్వినియోగం చేశారని ఆరోపణలు
- అనేక నగరాల్లో ఉన్న ఆస్తుల విలువ సుమారు రూ. 5,000 కోట్లుగా అంచనా
- జాతీయ పార్టీగా నిలబడటానికి తడబడుతున్న కాంగ్రెస్ కు పెద్ద దెబ్బే.

తేజస్వి
హైదరాబాద్

నేషనల్ హెరాల్డ్కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి ) ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్లను ప్రస్తావించింది. అలాగే, సీనియర్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా అనేక మంది పేర్లను పేర్కొంది. ఈ వ్యవహారంపై ఈ నెల 25న ప్రత్యేక కోర్టు విచారణ నిర్వహిం చనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి.

నేషనల్ హెరాల్డ్ కేసు అనేది భారతీయ రాజకీయాలలో ప్రముఖమైన చట్టపరమైన వివాదం. ఈ కేసు 2012లో బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి ఢిల్లీలోని ఒక కోర్టులో దాఖలు చేసిన ఫిర్యాదుతో ప్రారంభమైంది. స్వామి ఆరోపించిన ప్రకారం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరియు పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ తమ సంస్థ అయిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏ కేజే ఎల్ ) సంస్థను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని, తద్వారా నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆస్తులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

ఎ జే ఎల్ సంస్థ 1937లో పండిత జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో స్థాపించబడింది. ఈ సంస్థ నేషనల్ హెరాల్డ్, క్వామీ ఆవాజ్ మరియు నవజీవన్ పత్రికలను ప్రచురించేది. ఎ జేఎల్ ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్లో ప్రధాన కార్యాల యాన్ని కలిగి ఉంది. ఈ సంస్థకు అనేక నగరాల్లో భవనాలు మరియు ఆస్తులు ఉన్నాయి, వాటి విలువ సుమారు రూ. 5,000 కోట్లుగా అంచనా వేయబడింది. యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2010లో స్థాపించబడింది. ఈ సంస్థకు రూ. 5లక్షల చెల్లించిన మూలధనం ఉంది. సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ ఈ సంస్థలో ప్రధాన భాగస్వాములుగా ఉన్నారు. స్వామి ఆరోపించినట్లుగా, ఈ సంస్థ ఎజేఎల్ యొక్క 99% షేర్లను స్వాధీనం చేసుకుంది. స్వామి ఫిర్యాదుపై ఢిల్లీ కోర్టు విచారణ ప్రారంభించింది. సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీల పై మోసం , క్రిమినల్ కుట్ర, ఆస్తుల దుర్వినియోగం వంటి ఆరోపణలు మోపబడ్డాయి. ఈ కేసు రాజకీయ వాదనలకు దారితీసింది, కాంగ్రెస్ పార్టీ దీనిని రాజకీయ ప్రతీకారం అని పేర్కొంది.

2025 ఏప్రిల్ 15న, భారతీయ ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఈ డి ) సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీపై నకిలీ కంపెనీ స్థాపించి రూ. 2,300 కోట్ల విలువైన ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకు న్నారని ఆరోపిస్తూ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఇతర కాంగ్రె స్ నాయకులు కూడా నిందితులుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యను రాజకీయ ప్రతీకారం అని పేర్కొంది. 2012 నవంబర్ 1న, బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి ఢిల్లీలోని ఒక కోర్టులో ఒక వ్యక్తిగత ఫిర్యాదు దాఖలు చేసారు. ఈ ఫిర్యాదులో ఆయన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరియు పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీపై 16 బిలియన్డాలర్ల (190 మిలియన్ డాలర్ల ) మోసం చేసారని ఆరోపించారు. ఈ ఆరోపణ ప్రకారం, వారు తమ ప్రైవేట్ సంస్థ అయిన యంగ్ ఇండియన్ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎ జేఎల్ ) అనే పబ్లిక్ లిమిటెడ్ కంపె నీని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఫిర్యాదులో స్వామి ఇలా పేర్కొన్నారు: సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ మోసం ద్వారా నేషనల్ హెరాల్డ్ మరియు క్వామీ ఆవాజ్ పత్రికల ప్రచురణ హక్కులను పొందా రని,ఢిల్లీ మరియు ఉత్తరప్రదేశ్లో ఉన్న ఆస్తులను కూడా ఈ ఫ్రాడ్లో భాగం గా స్వాధీనం చేసుకున్నారని,ఈ ఆస్తులను పత్రికలు ప్రచురిం చడానికి మాత్రమే ప్రభుత్వాలు మంజూరు చేసినప్పటికీ, వాటిని తప్పుగా ఉపయో గించి పాస్పోర్ట్ కార్యాలయం నిర్వహించడం ద్వారా అంగీకరించ బడిన అద్దె నుంచి కోట్ల రూపాయల ఆదాయం పొందారని ఆరోపించారు.

ఈ ఆరోపణలతో పాటు, స్వామి 2011 ఫిబ్రవరి 26న ఎ జే ఎల్ సంస్థ 90 కోట్ల (11 మిలియన్ డాలర్ల ) విలువైన రుణాన్ని, అంగీకార రేటు లేకుండా, అంగీకరించింది అని తెలిపారు. ఈ మొత్తం 90 మిలియన్ (9 కోట్ల) షేర్లను యంగ్ ఇండియన్ కు మంజూరు చేసినట్లు తెలిపారు. స్వామి మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు వాణిజ్య ప్రయోజనాల కోసం బట్టి రుణాలు ఇవ్వడం అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. స్వామి, రుణం ఇవ్వడం వలన ప్రజల డబ్బును వాడటం వంటి ఆరోపణలపై కేంద్ర అన్వేషణ బ్యూరో (సిబిఐ ) ద్వారా విచారణ జరిపించాలని, అలాగే భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీపై ప్రజా డబ్బును ఉపయో గించడంపై గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

2012 నవంబర్ 2న, కాంగ్రెస్ పార్టీ ఈ ఆరోపణలకు స్పందిస్తూ, నేష నల్ హెరాల్డ్ పత్రికను పునరుద్ధరించడానికి మాత్రమే ఈ రుణం ఇవ్వ బడిందని, వాణిజ్య ప్రయోజనాల కోసం ఏమి చేయలేదని క్లారిఫై చేసింది. స్వామి యొక్క ఫిర్యాదుపై కోర్టులో క్రిమినల్ విచారణలు ప్రారం భమయ్యాయి. వివిధ తేదీలలో కోర్టు విచారణ చేపట్టింది. అప్పటికే, కోర్టు ముందస్తు విచారణ ఆధారంగా, పలు ఆరోపణలపై ప్రధాన ఆధా రా లు కనుగొన్నట్లు తెలిపింది. కోర్టు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు ఇతర నిందితులను కేసులో సమక్షం కావాలని సూచించింది.

2014 జూన్ 26న, ఢిల్లీ మెట్రపాలిటన్ మేజిస్ట్రేట్ గోమతి మానోకా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మోటీలాల్ వోరా, ఆస్కర్ ఫర్నాండిస్, సుమన్ దుబే మరియు సమ్ పిట్రోడాను 7 ఆగస్టు 2014 న కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. కోర్టు తెలిపిన మేరకు, "ప్రస్తుత ఆధారాల ప్రకారం, యంగ్ ఇండియన్ సంస్థ నిజంగా ఒక కపటంగా లేదా చిత్తరగించడానికి ఉపయోగించబడింది, అది ప్రజా డబ్బును వ్యక్తిగత ప్రయోజనాలకు మార్చడానికి ఉపయోగపడింది," అని పేర్కొం ది.అందరూ కలిసి గడిచిన ప్రయోజనాల కోసం క్రిమినల్ కుట్రలో భాగస్వాములయ్యారని కోర్టు గమనించింది. కోర్టు విచారణ ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో మొత్తం మీద ఈ కేసులో ముఖ్యంగా సోనియా ,రాహుల్ గాంధీల పేర్లు చార్జ్ షీట్ కి ఎక్కడం మాత్రం ఇదే మొదటిసారి. ఇప్పటికే జాతీయ పార్టీగా నిలబదలేకపోతున్న కాంగ్రెస్ గౌరవానికి ఇది ఒక పెద్ద దెబ్బే.దీని పరిణామాలు దేశంలో కాంగ్రెస్ పై ఎలా చూపిస్తాయో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# స్వచ్ఛంద భూదాన్ డెబ్బయి ఐదేళ్ళు




- నాంది పలికిన సర్వోదయ దార్శనికుడు 'ఆచార్య వినోబా భావే'
- 'స్వచ్ఛంద భూసేకరణ', 'చట్ట బద్ధమైన భూవితరణ' జరగాలని పోరాటం
- 'భూదాన్ మూవ్మెంట్' పేరుతో అఖండ భారత దేశమంతా పాదయాత్ర
- ఒక మారుమూల పల్లె 'పోచంపల్లి'- 'భూదాన్ పోచంపల్లి'గా పేరుగాంచింది
- నూరెకరాల భూమిని తొట్ట తొలి భూదానంగా ఇచ్చిన పోచంపల్లి జమీన్ దార్

నీలం రాంబాబు నాయుడు
8977247578

భారత స్వాతంత్ర్య సమరం సాగినన్ని రోజులు మహాత్మ గాంధీజీని, ఆయన అహింసావాద సిద్ధాంతాలను అత్యంత దగ్గరగా అనుసరించిన మొట్ట మొదటి వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఆచార్య వినోబా భావేనే, అందుకే 1940 లోనే ఆయనను మహాత్మ గాంధి భారత దేశ మొదటి సత్యాగ్రహిగా ఎంపిక చేశారు. అలాగే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గాంధీజీ కన్న కలలను నెరవేర్చాలని ఎంతో తాపత్రయ పడిన మొట్ట మొదటి వ్యక్తి కూడా ఆయనే. ఆంగ్లేయుల కబంధ హస్తాల నుండి విడిపించుకున్న భారత దేశాన్ని జన సామరస్య దేశంగా, సుసం పన్న, సుస్థిర భారత దేశంగా చూడాలని ఆశించిన ఆయన సామాన్య సగటు ప్రజా జీవన అభ్యున్నతి కోసం, సామాజిక, ఆర్థిక తారతమ్యాల నిర్మూలన కోసం భారత దేశ వ్యాప్త సర్వోదయ వికాసానికి 'స్వచ్ఛంద భూసేకరణ', 'చట్ట బద్ధమైన భూవితరణ' జరగాలని, దానికి మరలా భారత దేశంలో ప్రజలందరినీ కదిలించే ఒక సామరస్య పోరాటం చేయాలని, దానికి తానే సమిధను కావాలని నిర్ణయించుకున్నారు.

'భూదాన్ మూవ్మెంట్' ద్వారా అఖండ భారత దేశమంతా పాదయాత్ర చేసి, గాంధేయ విధానాలను సామాన్య జీవన స్థిరత్వానికి జతపరచాలని ఒక ధృడ సంకల్పంతో తన ప్రాణాలకు తెగించి 1951, ఏప్రిల్ 18న 'స్వచ్ఛంద భూదాన్' ఉధ్యమానికి నాంది పలికారు. 75 ఏళ్ళ క్రితమే భారత దేశ సర్వ సామాన్య ప్రజల స్థితిగతులను అంచనా వేయగలిగిన ఆయన మేథస్సు చాలా మంది సామాన్య ప్రజల జీవితాలను ఆర్థిక స్థిరత్వం వైపు నడిపించగలిగింది. గాంధేయ విధానాలను గ్రామ గ్రామానికి చేర్చగలిగింది. భారత దేశ వ్యాప్తంగా వ్యక్తిత్వ వికాసానికి, సర్వోదయ వికాసానికి చెక్కు చెదరని పునాదులు వేసింది. అందుకే డెబ్బయి ఐదేళ్ళ సర్వోదయానికి దార్శనికుడు 'ఆచార్య వినోబా భావే.' 1951, ఏప్రిల్ 18 'భూదాన్' అనే ఒక మహా ధృఢ సంకల్పానికి అంకురార్పణ జరిగిన రోజు..భారత దేశపు దక్షిణాదిన భూస్వాముల్లో దాతృత్వపు ఆనవాళ్ళ మొలకెత్తిన రోజు..సాటి మనిషి సర్వోదయానికి ఒక జమీన్దార్ మొట్ట మొదటి జమానత్ ఇచ్చిన రోజు..భూమి లేని నిరుపేదలకు అండగా, భూస్వాముల హృదయాలను కదిలించే 'దండుగా' 'ఆచార్య వినోబా భావే" భూదాన్ ఉధ్యమానికి శ్రీకారం చుట్టిన రోజు..శివుడాజ్ఞకు శిరస్సు వంచి శివరాంపల్లి నుండి శిఖరమైన తన లక్ష్యంవైపు పాదచారిగా 'ఆచార్య వినోబా భావే' భారత దేశ పాదయాత్రను ప్రారంభించిన రోజు..తెలంగాణ శిగలోని ఒక మారుమూల పల్లె 'పోచంపల్లి'– 'భూదాన్ పోచంపల్లి'గా భారత దేశ శిగలో చేరిన రోజు..సామాన్య మానవ సర్వోదయ వికాసానికి స్పందించి పోచంపల్లి జమీన్ దార్ వెదిరే రామచంద్రా రెడ్డి దాతృత్వంతో భూమి లేని నిరుపేదలకు పంచమని తన నూరెకరాల భూమిని తొట్ట తొలి భూదానంగా ధృవీకరించిన రోజు..భారత దేశ సమగ్ర సామరస్య ప్రయోజనాల కోసం, సామాన్య సగటు ప్రజానీక అభ్యున్నతి కోసం, సామాజిక, ఆర్థిక తారతమ్య నిర్మూలన కోసం తన ప్రాణాలకు తెగించి భారత దేశ వ్యాప్త సర్వోదయ వికాసానికి 'ఆచార్య వినోబా భావే' తలపెట్టిన 'భూదాన్' ఉధ్యమ స్ఫూర్తికి 2025, ఏప్రిల్ 18 వాటికి 74 ఏళ్ళు నిండాయి.

కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులవుతారు అని ఒక మహాకవి పలికిన ఆ మాటలు 'ఆచార్య వినోబా భావే' విషయంలో అక్షర సత్యాలు, ఎందుకంటే ఒక మనిషి తన దృఢమైన సంకల్పంతో ఉక్కు మనిషిగా మారి తనను తానే సైన్యంగా చేసుకుని, ఎన్నో గాయాలతో, రుగ్మతలతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారతీయ సమాజాన్ని సంస్కరించి చక్కదిద్దే బాధ్యతను తన భుజాలకెత్తుకున్నాడు. సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని, కొత్తగా ఏర్పాటైన రాజ్యాంగాన్ని, పరిపాలనా పరిస్థితులను ప్రజలు అప్పుడప్పుడే అర్థం చేసుకుంటున్న రోజులవి. మరో పక్క ఆంగ్లేయులు తమ స్వార్థం కోసం ప్రోత్సహించిన చిన్న చిన్న సామ్రాజ్యాలు, వాటిని ఏలుతున్న రాజులు ప్రభుత్వానికి, ప్రజలకి తలనొప్పిగా మారి ఉన్న అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వినోబా భావే అడుగులు తడబడలేదు. తాను స్వీకరించిన ధృడ సంకల్పం ముందు, తాను గురి పెట్టిన మహా లక్ష్యం ముందు ఇవేమి పెద్దవి కాదన్న విశ్వాశంతో 'భూదాన్' అనే నినాదాన్ని పట్టుకుని, నిబ్బరంగా, నిరాడంబరంగా, ఒక్కడుగా సభ్య సమాజంలోకి తన అడుగులు ముందుకేశాడు 'ఆచార్య వినోబా భావే,' అదే 'భూదాన్ ఉధ్యమానికి' భారమైన, ఎంతో భాధ్యత కలిగిన మొట్ట మొదటి అడుగు.

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి వాళ్ళలో దేశమంతా ఒక రకమైన పరిస్థితులు ఉంటే, దక్షిణ భారత దేశంలోని అప్పటి మద్రాస్ రాష్ట్రంలోని ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో మాత్రం ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయని వినోబా తెలుసుకుని, వాటిని విశితంగా పరిశీలించారు. అయితే ప్రజలందరి పరస్పర సహాయంతో, శాంతియుతంగా, సామరస్య విధానంలో తాను జరపాలని కోరుకుంటున్న స్వచ్ఛంద 'భూసేకరణ–భూవితరణ' పోరాటానికి ఈ ప్రాంతమే అనువైనదని ఆయన ప్రత్యేకించి ఎంచుకున్నారు. ఎందుకంటే అప్పట్లోనే ఉత్తర, దక్షిణ తెలంగాణ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో అంతర్గత భూపోరాటాలు పొడచూపాయి. భూమి లేని ప్రజలు, భూస్వాములపై తిరుగుబాటును ప్రకటించి, దానిని తీవ్రతరం చేయడానికి సిద్ధ పడుతున్నారు. వారిని సమర్థించడానికి, సహాయం చేయడానికి అప్పటికే కమ్యూనిస్టులు ముందుకొచ్చారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలోనే అంతుర్యుద్ధ వాతావరణం నెలకొంటుంది. అది ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి దావానలంలా వ్యాపించి, దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. ఇది వర్ధమాన భారత దేశానికి ఏ మాత్రం మంచిది కాదు గనుక దీనిని ఎట్టి పరిస్థితులలోనైనా కట్టడి చేయాల్సిందేనని, దీనికి శాశ్వత పరిష్కారం చూపించాల్సిందేనని నిర్ణయించుకున్నారు వినోబా భావే.అందుకే ధక్షిణ భారత దేశంలోని మద్రాస్ రాష్ట్రంలో, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రత్యేకమైన పరిస్థితులను, వాటి తీవ్రతను తన సహచర ఉధ్యమ స్ఫూర్తిపరులకు వివరించి, అప్పటికి జరగవలసిన జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సును ఈ ప్రాంతంలోనే నిర్వహించి, అక్కడి ప్రజలందరికీ దేశ అంతరంగిక భద్రతలో కీలకమైన శాంతి, సామరస్య విధానాలను వివరించాలని నిర్ణయించారు. 1961, ఏప్రిల్ 9, 10, 11 తేదీలలో హైదరాబాద్ శివారులోని శివరాంపల్లిలో జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకి దేశ నలు మూలల నుండి పలువురు ప్రముఖ గాంధేయ వాదులు, సర్వోదయ క్రియాశీలనాయకులు హాజరయ్యారు. ఈ సదస్సు చివరి రోజున తాను భారత దేశ వ్యాప్తంగా 'స్వచ్ఛంద భూదాన్' ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు ఆచార్య వినోబా భావే. అది కూడా ప్రజలు స్వచ్ఛంద భూపోరాటానికి సిద్ధపడుతున్న తెలంగాణ ప్రాంతం నుండే ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. తొలి విడతగా శివరాంపల్లి నుండి మహారాష్ట్రలోని పౌనార్ వరకు తాను పాదయాత్ర చేస్తానని ఆయన ప్రకటించారు.దీనిలో భాగంగానే ఆచార్య వినోబా తన సహచరులతో కలిసి 1961, ఏప్రిల్ 15న శివరాంపల్లి నుండి పాదయాత్రగా కదిలి గ్రామ గ్రామాలను సందర్శిస్తూ ఏప్రిల్ 17 రాత్రి వరకు అప్పటి నల్గొండ జిల్లాలోని పోచంపల్లి అనే ఒక గ్రామానికి చేరుకున్నారు. ఆ రాత్రి ఆయన అక్కడే బస చేసేందుకు గ్రామ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆ గ్రామం గురించి, పరిస్థితుల గురించి ఆయన ఆరా తీయగా, అప్పట్లో ఆ గ్రామంలో సుమారు 700 కుటుంబాలు నివసిస్తున్నాయని, వారిలో కనీసం సెంటు భూమి కూడా లేని కుటుంబాలు దాదాపు 50 వరకు ఉన్నాయని ఆ గ్రామ నాయకులు ఆయనకు వివరించారు. అప్పటికే నల్గొండ జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్ట్ నాయకుల ఆధ్వర్యంలో భూమి లేని ప్రజలందరూ భూమి కోసం భూస్వాముల మీద తిరుగుబాటు చేయాలని ఒక ఉధ్యమానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అటువంటి క్లిష్ట సమయంలో ఆచార్య వినోబా ఆ గ్రామానికి వెళ్ళడంతో భూమి లేని గ్రామస్తులంతా ఆయన దగ్గరకు వచ్చి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. దానికి ఆయన వారితో మనకు ఏమి కావాలన్నా దానిని మనం సామరస్యంతోనే సాధించుకోవాలని, ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధేయ విధానం మనకు అదే నేర్పిస్తుందని నచ్చజెప్పారు. ఆ తరువాత మీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి మీ గ్రామంలో ఉన్న మార్గమేమిటని వారిని అడిగారు.

దానికి వారు ఆ గ్రామంలోనే ఉన్న భూస్వామి వెదిరే రామచంద్రా రెడ్డి గురించి ఆచార్య వినోబాకు వివరించి ఆయనను ఒప్పించి తమ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 2 ఎకరాలచొప్పున వ్యవసాయ భూమిని ఇప్పిస్తే తాము వ్యవసాయం చేసుకుంటూ సామరస్యంగా జీవిస్తామని చెప్పారు. దాంతో వినోబా భావే తాను ఆ భూస్వామితో మాట్లాడతానని, వారి సమస్యకు పరిష్కారం చూపిస్తానని అప్పటి వరకూ సంయమనం పాటించాలని వారికి సూచించి వారిని సాగనంపారు. 'భావే' పిలుపే ప్రభంజనమైంది.. అఖండ భారతాన్ని కదిలించింది..ఆచార్య వినోబా భావే ఇచ్చిన పిలుపు ఆ ప్రాంతమంతా ప్రభంజనంలా వ్యాపించింది. జనం తండోప తండాలుగా వచ్చి ఆయనను కలిసి వెళ్లుతున్నారు. ఆరోజు ఏప్రిల్ 18, 1951.. ఆ రోజు ఉదయాన్నే ఆయన తన దినచర్యను ముగించుకుని, త్వరగా అ భూస్వామిని కలవాలని తన సహచరులు, ఆ గ్రామ నాయకుల ద్వారా వెదిరే రామచంద్రా రెడ్డికి కబురు పంపించి ఆయనే స్వయంగా వెళ్ళి ఆ భూస్వామిని కలిసి మాట్లాడారు.

(మిగతా రేపటి సంచికలో)

# "కోనసీమ: అభివృద్ధి పేరుతో ప్రకృతి విధ్వంసం"

"ప్రకృతి అందాలతో కళ కళలాడిన కోనసీమ, ఒకప్పుడు పచ్చని భూమి, శక్తివంతమైన గాలి, ప్రకృతిలో నిలబడిన జీవన విధానం మరిచి, ఇప్పుడు అభివృద్ధి పేరుతో నశించిపోతున్నది. గోదావరి నది ఒడ్డున వేలాది ఏళ్లుగా శ్రేష్టమైన వ్యవసాయ సంపదను పోషించిన ఈ భూమి, క్రమంగా ప్రకృతి, పర్యావరణ, ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ మార్పు ఏ మాత్రం శాస్త్రీయంగా కాకుండా, చమురు తవ్వకాల వలన ఉద్భవించిన పరిణామాల వల్ల ఏర్పడింది."

ఈ విధ్వంసం మొదలు పెట్టిన సంస్థ –ఓఎన్జిసి . 1980లలో ఒక పరీక్షాత్మక బోర్వెల్గా ప్రారంభమైన ప్రస్థానం, నేటి వరకు శతాధిక చమురు బోర్లుగా విస్తరించింది. మొదట్లో అభివృద్ధికి చిహ్నంగా కనిపించిన ఈ తవ్వకాలు, నేడు ఒక పారిశ్రామిక వలయంగా మారి కోనసీమని చుట్టుముట్టాయి. ముమ్మిడివరం, రాయవరం, అమలాపురం మండలాల్లో ప్రతి నాలుగు కి.మీ.లకో ఒక బోరు ఉండే స్థితి ఏర్పడింది. రోజూ సగటున 17,000 బారెళ్ళ క్రూడ్ ఆయిల్ను వెలికితీస్తున్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలోని చిన్న శాతం మాత్రమే అయినా, ప్రాంతీయంగా ఇది విపరీతమైన పర్యావరణ నాశనానికి దారితీస్తోంది.

ఈ తవ్వకాలు భూకంపాలను ప్రేరేపిస్తున్నాయి. ఇది 'ఇన్డ్యూస్డ్ సీస్మిసిటీ'గా పిలవబడుతుంది. అమెరికాలోని ఓక్లహోమా రాష్ట్రంలో ఫ్రాకింగ్ కారణంగా వచ్చిన మినర్ భూకంపాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అధ్యయనాల అంశంగా మారాయి. అదే తరహాలో కోనసీమలో ఇటీవల ఆరు నెలల వ్యవధిలో ఐదు చిన్న ప్రకంపనలు నమోదయ్యాయి. ప్రజలు భయభ్రాంతులకు లోనవుతు న్నారు. కొంతమంది రైతులు తమ బావుల్లో మంటలు వచ్చాయని పేర్కొన్నారు. ఇదంతా యాంత్రికంగా భూమిలోకి పంపే ప్రెషర్, చమురుతో పాటు వెలువడే గ్యాస్ల కారణంగా ఏర్పడుతున్న పరిణామాలు. ప్రభుత్వ స్థాయి పర్యవేక్షణలు అంతగా ఉండకపోవడం వల్ల వీటి ప్రభావం తక్కువగానే మాట్లాడబడుతోంది కానీ మౌనంగా పెరుగుతున్న ప్రమాద ఘడియలు ఇది.



వైద్యపరంగా చూడాలి అంటే, గాలి, నీరు, నేల అన్నీ కలుషితమవుతున్నాయి. గాలిలో హైడ్రోకార్బన్ వాసనలు గణనీయంగా పెరిగాయి. ఒక ఆరోగ్య పరిశోధన ప్రకారం, ముమ్మిడివరం ప్రాంతంలో 2015 నుండి 2022 మధ్యకాలంలో శ్వాసకోశ సంబంధిత వ్యాధుల సంఖ్య 42 శాతం పెరిగింది. గర్భిణీ స్త్రీలలో జబ్బులు, శిశువుల పుట్టుకలలో లోపాలు, చర్మ వ్యాధులు పెరిగాయి. డాక్టర్లు ప్రజలకు దీన్ని నేరుగా చెప్పలేని పరిస్థితి ఏర్పడుతోంది, ఎందుకంటే ఆయిల్ కంపెనీల ప్రభావం స్థానిక హాస్పిటల్స్కు చేరుతోంది. ఒక వైపు పరిశ్రమ, మరో వైపు నిశబ్ద వ్యాధుల ప్రభావం – ఇది మనుగడ మీద దాడి. పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్దేశించిన నిబంధనలు మాత్రం ఒక విపరీతమైన చిత్తశుద్ధిని కోల్పోయాయి. 2023లో దాఖలైన RTI ప్రకారం, గత పదేళ్లలో గ్రీన్ క్లీయరెన్స్ పొందిన 146 బోర్లలో 38కి సరైన పబ్లిక్ హియరింగ్లు జరగలేదు. నాలుగు బోర్లకు ఇసిఎస్ నివేదికలు నకిలీగా ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. అమలాపురంలో ఒక హియరింగ్కు కేవలం 28 మంది మాత్రమే హాజరయ్యారు. కానీ అధికార నివేదికల్లో "స్థానికుల మద్దతుతో" అన్న వాక్యాలే కనిపించాయి. ప్రజల అభిప్రాయాలు కనీసం లిపిబద్ధమవ్వడం లేదు. అభివృద్ధి పేరు చెప్పి ప్రజాస్వామ్యాన్ని మూయించి వేసే తలంపు ఇది. వ్యవసాయం %–% కోనసీమ సుగంధతకు మూలమైన జీవనదారి %–% ఇప్పుడు ఒక నిర్వీర్య వ్యవస్థగా మారిపోతోంది. నేల రసాయనికంగా బలహీనమవుతోంది. తడిన భూమిలో తడి ఉండటం లేదు. పంటల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయి. రైతులు వరుస పంటల నుండి ఒకే పంటపైన ఆధారపడుతున్నారు. ఒకప్పుడు ఏడాదికి రెండు పంటలు వేసే రైతు ఇప్పుడు ఒకే సీజన్కే పరిమితమవుతున్నారు. బోర్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో నూనె పొరల వల్ల నీటి నిల్వలు కలుషితమవుతున్నాయి. గ్రామీణ నీటిపారుదల వ్యవస్థలు దెబ్బతింటున్నాయి.మత్స్యకార కుటుంబాల జీవితం కూడా నిలుపుదలేని నష్టాన్ని ఎదుర్కొంటోంది. సముద్రాల్లోకి పారవేసే ఫార్మా వ్యర్థాలు, నూనె మిశ్రమాలు, గ్యాస్ లీకులు వల్ల చేపల వాసన మారుతోంది. చేపల పరిమాణం తగ్గిపోతోంది. చేపల చర్మం నలుపుగా మారిపోతోంది. 2024 జనవరిలో విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం, తూర్పుగోదావరి జిల్లాలో మత్స్య ఆదాయం గత ఐదేళ్లలో 40 శాతం తగ్గింది. మత్స్యకారులు వేరే వృత్తుల వైపు మళ్ళుతున్నారు. ఇది ఒక్క కోనసీమ కథ కాదు – ఇది మన దేశ మలిన అభివృద్ధి శైలికి ప్రతిబింబం.

జనాభా గణాంకాలూ మరింత గంభీరమైన సంకేతాలను ఇస్తున్నాయి. 2011 జనగణన ప్రకారం ముమ్మిడివరం మండలం జనాభా 1.12 లక్షలు. 2021లో మాత్రం అది 1.01 లక్షలకు పడిపోయింది. ఇది సహజ మార్పు కాదు – వలసల వాస్తవికత. గ్రామాల్లో పాఠశాలలు మూతపడుతున్నాయి. ఉపాధి లేక గ్రామాన్ని వదిలిపెట్టే రైతులు నెలకు కనీసం 300 మందే ఉంటున్నారు. కుటుంబాలు బంధాల్ని తెంచుకుని నగరాలకు వలస వెళ్తున్నాయి. మట్టిలో కలిసిన జీవనశైలి నగర కాలుష్యంలో అర్థరహితంగా మిగిలిపోతోంది.

ఈ పరిస్థితిలో ఉన్నప్పుడు పరిష్కారం కొరతగా ఉంది అనడం నిజం కాదు. పరిష్కారాల కోత కాదు – మన దృష్టిలో తెరచని కోణమే సమస్య. ప్రతి బోరు తవ్వకానికి ముందు సమగ్ర భూగర్భ అంచనాలు చేయాలి. GIS ఆధారిత భూకంప సున్నిత మాపింగ్ తప్పనిసరి. డ్రోన్ సర్వేలు, భూగర్భ నమూనాల విశ్లేషణ, నేరుగా ప్రజలకు సమాచారం అందించేందుకు డేటా హక్కు చట్టాన్ని వాడాలి. ఆయిల్ కంపెనీల CSR నిధులను ప్రకటనలకే కాకుం డా, స్థానిక ఆసుపత్రులు, పాఠశాలలు, గ్రామీణ ఉపాధి కేంద్రాల కోసం వినియోగించాలి. పర్యావరణ నియంత్రణ మండలి నిస్సహాయంగా కాకుండా, శాస్త్రీయంగా పనిచేసే సంస్థగా మారాలి.ఇంకా ముఖ్యంగా భూమిని మన జీవన భాగస్వామిగా చూడటం మొదలుపెట్టాలి. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేలకి మళ్లీ జీవం పోయాలి. ఎకోటూరిజం ద్వారా స్థానికులకు ఆదాయం రావాలి. విద్యార్థులలో పర్యావరణంపై స్పష్టమైన అవగాహన పెంచాలి. ఇది ప్రభుత్వాలకు వదిలేయాల్సిన బాధ్యత కాదు మనందరిమీద ఉన్న బాధ్యత. ప్రతీ గ్రామస్థుడు ఒక పర్యావరణ కార్యకర్తగా మారాలి.

గొనప అప్పన్న , 9440733620

# బిజినెస్

## యుపిఐ ఆధారిత చెల్లింపు పరిష్కారాలకు జాగ్ల్ ఓకే

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ స్పెండ్ మేనేజ్ మెంట్ కంపెనీ జాగ్ల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి థర్డ్-పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్ (TPAP) ఆమోదాన్ని పొందినట్లు ప్రకటించింది. అభివృద్ధి తన ప్లాట్ఫారమ్ ద్వారా నేరుగా UPI-ఆధారిత చెల్లింపు పరిష్కారాలను అందించడానికి జాగ్ల్‌ని అనుమతిస్తుంది, దాని డిజిటల్ పర్యావరణ వ్యవస్థలో 3 మిలియన్ల మంది నిమగ్నమైన వినియోగదారులను శక్తివంతం చేస్తుంది.

అభివృద్ధి గురించి మాట్లాడుతూ జాగ్ల్ వ్యవస్థాపకుడు మరియు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్నా రాయణం మాట్లాడుతూ, "భారతదేశం యొక్క అత్యంత సమగ్రమైన మరియు అతుకులు లేని ఫిన్టెక్ పర్యావరణ వ్యవస్థను నిర్మించే మా ప్రయాణంలో TPAP ఆమోదం పొందడం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

తక్షణ ఖర్చుల నుండి తిరిగి చెల్లింపులు మరియు క్రమబద్ధీకరించిన బీమా చెల్లింపులు వినియోగ దారుని పునరా వృతం చేస్తాయి మరియు SIP చెల్లింపులను పునరావృతం చేస్తాయి. జాగ్ల్ కోసం మా దృష్టి పూర్తిగా UPI వన్ వరల్డ్‌తో సమలేఖనం చేయబడిందిఅంతటా సరిహద్దు చెల్లింపులు, బహుళ-ఖాతా యుపిఐ నిర్వహణ మరియు వ్యాపారాలకు నిజమైన ప్రపంచ ఆర్థిక అనుభవాన్ని అందించడానికి సంక్లిష్టమైన ఆర్థిక వర్క్‌ఫ్లోలను సులభతరం చేయడం. అని అన్నారు.

## చెన్నై సూపర్ కింగ్స్ కోసం ఫెడెక్స్ డిజిటల్ ఫిల్మ్



ముంబై : ప్రపంచంలోనే అతి పెద్ద ఎక్స్ప్రెస్ ట్రాన్స్ పోర్టేషన్ కంపెనీ అయిన ఫెడరల్ ఎక్స్‌ప్రెస్ కార్పొరేషన్ ("ఫెడెక్స్"), సిఎస్ కె యొక్క ముగ్గురు దిగ్గజ ఆటగాళ్లు-మహేంద్ర సింగ్ ధోనీ, రుతురాజ్ గైక్వాడ్ మరియు రవిచంద్రన్ అశ్విన్‌లను కలిగి ఉన్న తన తాజా ఫెడ్ఎక్స్ - చెన్నై సూపర్ కింగ్స్ డిజిటల్ ఫిల్మ్‌ను భారతదేశంలో ఆవిష్కరించింది. సిఎస్కెతో మా బహుళ-సంవత్సరాల అనుబంధం మిలియన్ల మంది మక్కువగల క్రికెట్ అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి అనుమతిస్తుంది, అదే సమయంలో వ్యాపారాలను బలోపేతం చేయడంలో మా నిబద్ధతను బలపరుస్తుంది" అని వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, ఎయిర్ నెట్‌వర్క్ మరియు కస్టమర్ అనుభవం, మిడిల్ ఈస్ట్, భారత ఉపఖండం మరియు ఆఫ్రికా, ఫెడ్ఎక్స్ నితిన్ నవనీత్ తాటివాలా అన్నారు. "క్రికెట్‌లో విజయానికి స్థితిస్థాపకత మరియు వ్యూహం ఎంత అవసరమో, అలాగే వ్యవస్థాపకత కూడా అవసరం. ప్రతి వెలుపలి వ్యాపారఆలోచన రూపుదిద్దుకోవడానికి సరైనమద్దతు అవసరం, మరియు వ్యాపారాలు సాహసోపేతమైన దార్శనికతలను వాస్తవికంగా మార్చడంలో సహాయపడటానికి మేము గర్విస్తున్నాము." అని అన్నారు.

## అమేజాన్ టాబ్లెట్స్‌కు స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాం




బెంగళూరు : ల్యాప్‌టాప్ శ్రేణి లో సాధించిన ఘన విజయం తరువాత అమేజాన్ ఇండియా తమ స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాంను టాబ్లెట్స్‌కువిస్తరించిన విషయం ఈ రోజు ప్రకటించింది. నిర్దిష్టమైన కస్టమర్ అవసరాలు మరియు వాడకం ప్రాధాన్య తలు ఆధారంగా నిపుణులు కూర్పు చేసిన సిఫారసుల ద్వారా ప్రోగ్రాం డివైజ్ ఎంపికను సరళం చేసింది. 2024లో 26% ఇయర్-ఓవర్-ఇయర్ వృద్ధితో అమేజాన్ ఇండియా కోసం టాబ్లెట్స్ అత్యధిక వృద్ధి శ్రేణిని సూచిస్తున్నాయి. "ద స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాం, కస్టమర్స్ అవసరాలకు భిన్నంగా పని చేయడం ద్వారా రూపొందించబడింది. ఇది కొనుగోలు అనుభవాన్ని ఎంతగానో పెంచింది, దాని స్పష్టత మరియు ఖచ్చితత్వం కోసం సాటిలేని ఫీడ్‌బ్యాక్‌ను సంపాదించింది," అని జేబాఖాన్, డైరెక్టర్,కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్, అమేజాన్ ఇండియా అన్నారు. "వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మరియు సాంకేతిక వివరణలలో లభించే వివిధ రకాల ఆప్షన్స్‌తో బయ్యర్లు తరచుగా ఆనందించారని వినియోగదారు అభిప్రాయాలు తెలియచేస్తున్నాయి. కస్టమర్లు ల్యాప్‌టాప్స్ మరియు టాబ్లెట్స్ కోసం ఏ విధంగా షాపింగ్ చేస్తారో పరివ ర్తనం చేయడం ద్వారా ఈ సమస్యను ఈ ప్రోగ్రాం పరిష్కరిస్తుంది. సంక్లిష్టమైన వివరణలను పోల్చడానికి బదులుగా, నిపుణులు ధృవీకరించిన మరియు సాటిలేని విలువకు అందచేయబడే తమ నిర్దిష్టమైన అవసరాలు కోసం వారు ఉత్తమమైన డివైజ్‌ను ఎంచుకోవడాన్ని నిర్థారించే కస్టమర్లు ఇప్పుడు వాటి యొక్క ఉద్దేశ్యించబడిన వాడకం ఆధారంగా డివైజ్‌లను ఎంచుకోవచ్చు."అన్నారు.

## 'హ్యుందాయ్ ఆర్ట్ ఫర్ హోప్' సీజన్ 5 ప్రారంభం




న్యూఢిల్లీ : ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా, హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) యొక్క సీఎస్ ఆర్ విభాగం అయిన హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ (హెచ్ఎంఐఎఫ్), దాని ప్రధాన కళా కార్యక్రమం- 'హ్యుందాయ్ ఆర్ట్ ఫర్ హోప్' యొక్క 5వ సీజన్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. 2021లో ప్రారంభమైనప్పటి నుండి, ఈ కార్యక్రమం ఔత్సాహిక కళాకారులకు పరివర్తన కలిగించే వేదికగా మారింది, సృజనాత్మక వ్యక్తీకరణకు వీలు కల్పిస్తుంది మరియు సమ్మిళిత సాంస్కృతిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. హ్యుందాయ్ ఆర్ట్ ఫర్ హోప్ - సీజన్ 5 మే 1, 2025 నుండి అధికారిక వెబ్సైట్ - ద్వారా దరఖాస్తులను తెరుస్తుంది. ఈ కొత్త సీజన్లో, భారతదేశం అంతటా ఉన్న 50 మంది ప్రతిభావంతులైన కళాకారులు, ఆర్ట్ కలెక్టివ్స్ కు ఆర్థిక గ్రాంట్లు, ప్రొఫెషనల్ మెంటర్ షిప్ మరియు వారి పనిని ప్రదర్శించడానికి జాతీయ వేదికతో హెచ్ఎంఐఎల్ మద్దతు ఇస్తుంది. 'ఆర్ట్ ఫర్ హోప్ - సీజన్ 5' ప్రారంభం గురించి హెచ్ఎంఐఎల్, ఏవిపి & వర్టికల్ హెడ్ - కార్పొరేట్ అఫైర్స్, కార్పొరేట్ కమ్యూనికేషన్ & సోషల్, శ్రీ పునీత్ ఆనంద్ మాట్లాడుతూ "సృజనాత్మకత శక్తిని వేడు క జరుపుకోవడానికి ప్రపంచ ఆర్ట్ దినోత్సవం కంటే మెరుగైన సందర్భం మరొకటి లేదు. 'ఆర్ట్ ఫర్ హోప్' కార్యక్రమం కళాకారులకు మద్దతు ఇవ్వడమే కాకుండా, సమాజాలను ఉద్ధరించే మరియు మన ఉమ్మడి సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే వేదికగా ఎదిగింది. సీజన్ 5తో, కళాకారుల ను ప్రోత్సహించడానికి, వారి సంబంధిత కళారూపాలను విజయవంతం చేయడంలో వారికి సహాయపడటానికి మేము మా హృదయపూర్వక నిబద్ధతను వెల్లడిస్తున్నాము, తద్వారా మార్పును ప్రేరేపిస్తున్నాము. భారతదేశం యొక్క శక్తివంతమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాము" అని అన్నారు.

## రెడ్ మీ ఏ 5 స్మార్ట్ఫోన్ లాంచ్



బెంగుళూరు : జియోమీ ఇండియా టెక్నలాజీ మరియు అధనీకరణలో అగ్ర నాయకుడు. అది ఈ రోజు రెడ్ మీ ఏ 5 యొక్క లాంచ్‌ని ప్రకటించింది. ఎంట్రీ స్థాయి బ్రేక్ త్రూ లో అది గొప్ప పనితీరు ని అందిస్తుంది. 120Hz అత్యధిక రీఫ్రెష్ రేటు కలిగిన డిస్ప్లేతో ,32 ఎంపి ఏఐ డ్యూయల్ కెమెరా వ్యవస్థ, మృదువైన ప్రోసెసర్, రెడ్ మీ ఏ5 మునిగిపోయే మరియు చక్కని పనితీరుని అదనపు ఫీచర్స్ కావాలి అనుకునే వినియోగదారులకు అందిస్తుంది. డిజైన్, మన్నిక మరియు వాడుక బట్టీ ఈ పరికరం రోజువారీ స్మార్ట్ఫోన్ వాడుకని ఎలాంటి లోటు లేకుండా అందిస్తుంది. "రెడ్‌మీ ఏ5 మా నిబద్ధతని అందిస్తూ ఎంట్రీస్థాయి స్మార్ట్ఫోన్ వినియోగదారుల పరిమితులను విస్తరిస్తుంది. విభాగం లో పెద్ద మరియు 120Hz మృదువైన డిస్ప్లే ఎలాంటి ఇబ్బంది లేని విజువల్ ఫ్లూయిడీటీ ని అందిస్తూ విభాగం లో కొత్త ప్రమాణాలను సెట్ చేస్తుంది. 32 ఎంపి ఏఐ శక్తి తో కూడి ఉన్న కెమెరా రోజంతా బ్యాటరీని అందిస్తుంది మరియు అది వినియోగదారులకు ఎలాంటి లోటులేని పనితీరుని లేదా ఫీచర్‌లను అందిస్తుంది. జియోమీ వద్ద మేము అవసరంతో కూడిన ఆధునీకరణతో మేము కొనసాగుతూ ఉన్నాము. అది మనకి శక్తివంతమైన, నమ్మకమైన టెక్నాలజీని దాన్ని నమ్మే వారికి అందిస్తుంది మరియు అందరికీ ఆధునీకరణ ని ఎక్కువగా అందిస్తుంది." అని జియోమీ ఇండియా యొక్క చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనుజ్ శర్మ లాంచ్‌లో మాట్లాడుతూ అన్నారు.

## గరిష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



ఈక్విటీ బెంచ్‌మార్క్‌లు ఇవాళ్టి సెషన్ను రోజు గరిష్ట స్థాయిలో ముగించాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి ఉదయం గ్యాప్ డౌన్‌తో స్టార్ట్ అయిన మార్కెట్లు.. నిమిషాల వ్యవధిలోనే కోలుకొని బుల్ ర్యాలీ తీశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 309.40 పాయింట్లు (0.40 శాతం) లాభంతో.. 77,044.29 వద్ద, నిఫ్టీ 108.65 పాయింట్ల(0.47శాతం) లాభంతో.. 23,437.20 పాయింట్ల వద్ద నిలిచాయి. నిఫ్టీ ఇవాళ రెండు వారాల గరిష్ట స్థాయిని తాకడం మరో విశేషం.

నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 738.25 పాయింట్లు(1.41 శాతం) పెరిగి 53,117.75 వద్ద, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 371 పాయింట్లు పెరిగి 52,345 వద్ద స్థిరపడటంతో మార్కెట్ సెంటిమెంట్ ఉత్సాహంగా ఉంది. ఈక్విటీ బెంచ్ మార్క్‌లు ఇవాళ్టి సెషన్‌ను రోజు గరిష్ట స్థాయిలో ముగించడం మరో ఆసక్తికర అంశం. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగం షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్ లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర మరింత పెరిగింది. ఔన్సు 3,300 ఔన్సు డాలర్లు దాటి 3,317 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

నిన్న భారత స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో పెరిగిన సంగతి తెలిసిందే. అదే ఊపును మార్కెట్లు ఇవాళ వరుసగా మూడో రోజు కొనసాగించడం విశేషం. నిన్న మంగళవారం సెన్సెక్స్ 1,671.65 పాయింట్లు లేదా 2.22 శాతం లాభంతో.. నిఫ్టీ 513.45 పాయింట్లు లేదా 2.25 శాతం లాభంతో ముగిసిన సంగతి తెలిసిందే.

## 'డీప్ డైవ్'తో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిన కెనాన్



సృజనాత్మక సముదాయాలను సాధికారపరచడం లో తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ప్రముఖ డిజిటల్ ఇమేజింగ్ కంపెనీలలో ఒకటైన కెనాన్ ఇండియా, 'డీప్ డైవ్'ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇది ఔత్సాహిక చిత్రదర్శకులు, ఫోటో గ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ లను దృశ్య కథ చెప్పే కళ, సైన్సులో సమగ్ర నైపుణ్యంతో సన్నద్ధం చేసేందుకు రూపొందించిన పరిశ్రమ-మొదటి మాస్టర్క్లాస్.

క్రియేటర్లకు మొదటి మొదటి ప్రపంచ సమాజమైన ఐఎఫ్పి (సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాస్టర్క్లాస్, పరిశ్రమలోని అనుభవజ్ఞులు, దర్శకులతో కలిసి Canon ఇండియా నార్త్ స్టార్ అలయన్స్ భాగస్వాములు - ఎపర్చర్, ఈజో మరియు సెన్ హైజర్‌లతో సంక్లిష్టమైన వర్క్‌ఫ్లోలు, పోస్ట్-ప్రొడక్షన్ సమస్యలను కూడా అన్వేషిస్తుంది. ఇందులో పాల్గొనేవారు కెనాన్ నుంచి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతారు. సిద్ధార్థ్ శర్మ, రవి కె చంద్రన్, సంతోష్ శివన్, ఆనంద్ రతి, సుదీప్ ఛటర్జీ, జి వెంకట్ వంటి ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్లు మరియు చిత్రనిర్మాతలు ఉన్న కెనన్ అంబాసిడర్ల మార్గ దర్శకత్వం, క్రియాశీలక అనుభవాన్ని పొందేలా చేయడంతో పాటు పూర్తి పోస్ట్-ప్రొడక్షన్ వర్క్ ఫ్లోల గురించి సరైన జ్ఞానాన్ని కలిగి ఉండేలా చేస్తుంది. కెనాన్ ఇండియా అధ్యక్షుడు మరియు సీఈఓ తోషియాకి నోమురా మాట్లాడుతూ, "కెనాన్‌లో, మేము సృష్టికర్తలను ఎంతో విలువైన వారిగా భావిస్తాము. వారి అపరిమిత సృజనాత్మక సామర్థ్యాన్ని నమ్ముతాము.

నిజంగా రాణించేందుకు, సృష్టి కర్తలకు ప్రేరణ కన్నా ఎక్కువ అవసరమని మేము గుర్తించాము - వారికి సరైన జ్ఞానం, అత్యాధునిక సాంకేతికత మరియు సరిహద్దులను అధిగమిం చేందుకు వారికి ఆచరణాత్మక అనుభవం అవసరం. వారు కేవలం దృశ్య కథకులుగా కాకుండా పరిపూర్ణ షాట్‌ను సంగ్రహించడం నుంచి మెరుగుపెట్టిన తుది ఉత్పత్తిని అందించడం వరకు మొత్తం వర్క్‌ఫ్లోను ప్రావీణ్యం సంపాదిం చేందుకు పరిణామం చెందాలి.

డీప్ డైవ్‌తో, యువ, ప్రతిభావంతులైన చిత్రదర్శకులు మరియు ఫోటోగ్రాఫర్‌లు వాస్తవ ప్రపంచ నైపుణ్యాన్ని పొందగల, పరిశ్రమ నాయకులతో నిమగ్నమ య్యేలా, కెనాన్ అధునాతన ఇమేజింగ్ టెక్నాలజీ పరివర్తన శక్తిని అనుభవించగల అనుభవ వేదికను సృష్టించినందుకు కెనాన్ గర్విస్తోంది. ఇటువంటి ప్రయత్నాలతో, తదుపరి తరం సృజనాత్మక దార్శనికులకు సాధికారత కల్పించడం ద్వారా, మొత్తం పర్యావరణ వ్యవస్థ వృద్ధిని సులభతరం చేస్తున్నందుకు కెనాన్ గర్విస్తోంది" అని తెలిపారు.

## సాకీ X నైకా ఫ్యాషన్: స్టైల్ కో-క్యూరేటర్‌గా సమంత ప్రభు




ముంబై: వ్యక్తిగత శైలి అనేది స్వీయ వ్యక్తీకరణ యొక్క ఒక రూపంగా ఉన్న ప్రపంచంలో, సాకీ ఎక్స్ నైకా ఫ్యాషన్ ఆశయం ఆత్మవిశ్వాసం మరియు అప్రయత్న సొగసు యొక్క భాషను మాట్లాడే సేకరణను పరిచయం చేసింది. ప్రతి బోర్డ్రూమ్, ఫుట్పాత్ మరియు సోయిరీని కలిగి ఉన్న మహిళ కోసం రూపొందించిన ఈ సేకరణ కార్పొరేట్-కోర్ సౌందర్యాన్ని రోజువారీ దుస్తుల సౌలభ్యంతో మిళితం చేస్తుంది.

సాకీ సహ వ్యవస్థాపకురాలు మరియు సులభంగా పవర్ డ్రెస్సింగ్ యొక్క అంతిమ ప్రతిరూపం అయిన సమంతా ప్రభు సహవ్యవస్థాపకుడు, ఈ సేకరణ పదునైన,అధునాతన మరియు అంతులేని బహుముఖ శైలి పట్ల ఆమె అప్రయత్న వైఖరిని ప్రతిబింబిస్తుంది. ఈ శ్రేణిలో నిర్మాణాత్మక కో-ఆర్డ్ సెట్లు, సొగసైన ఎంబ్రాయిడరీ కుర్తాలు మరియు కాటన్, విస్కోస్ మరియు వోయిల్ వంటి శ్వాసించదగిన, వర్క్ వేర్-ఫ్రెండ్లీ బట్టలతో రూపొందించిన దుస్తులు ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా వార్డ్ రోబ్ లలో కార్పొరేట్-కోర్ మరియు బాస్-గర్ల్ సౌందర్యం ఆధిపత్యం కొనసాగిస్తున్నందున సాకీ ఎక్స్ నైకా ఫ్యాషన్ మహిళలు డెస్క్ నుండి డిన్నర్‌కు నిరాటంకంగా కదలడానికి అనుమతించే లైనప్‌ను అందిస్తుంది. సేకరణ యొక్క తటస్థ పాలెట్ మరియు బోల్డ్, నిర్మాణాత్మక ఛాయలు నిశ్శబ్ద ఆత్మవిశ్వాసాన్ని ప్రసారం చేస్తాయి. ఇవి బోర్డ్రూమ్ సమావేశాలు, పవర్ లంచ్లు మరియు ఆఫ్-డ్యూటీ సొగసులకు సరైనవి.

"నా దృష్టిలో స్టైల్ అనేది నేను ధరించే దుస్తుల్లో సాధికారతను పొందడమే" అని సమంత ప్రభు చెప్పారు."ఆశయాన్ని వ్యక్తిగత శైలితో సమతుల్యం చేస్తూ నిరంతరం ముందుకు సాగుతున్న ప్రతి మహిళకు ఈ సంకలనం ఒక ఉదాహరణ. మేము చాలా కష్టపడకుండా ప్రకటన చేసే భాగాలను రూపొందించాము. ఎందుకంటే నిజమైన శక్తి అప్రయత్నంగా ఉంటుంది.

## టాప్ 3 లో నిలిచిన ఖైతాన్ & కో, మేక్ మైట్రిప్ శార్దూల్ అమర్ చంద్ మంగళ్‌దాస్

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్ వర్క్ అయిన లింక్డ్ఇన్, నేడు 2025 టాప్ మిడ్ సైజ్ కంపెనీస్ ఇండియా జాబితాను ఆవిష్కరించింది, ప్రపంచవ్యాప్తంగా 5,000 కంటే తక్కువ మంది ఉద్యోగులు మరియు భారతదేశంలో కనీసం 250 మంది ఉద్యోగులు ఉన్న 15 కంపెనీలను ఈ జాబితా కలిగి ఉంది, ఇక్కడ నిపుణులు తమ కెరీర్‌లను నిర్మించుకోవచ్చు మరియు అభివృద్ధి చేసుకోవచ్చు. ప్లాట్‌ఫారమ్‌లోని మిలియన్ల మంది నిపుణుల కార్యాచరణ ఆధారంగా, ఈ జాబితా డిమాండ్‌లో ఉన్న నైపుణ్యాలు, అగ్ర స్థానాలు మరియు ఈ కంపెనీలలోని అతిపెద్ద ఉద్యోగ విధులపై పరిజానంను అందిస్తుంది, ఉద్యోగార్థులకు వారి తదుపరి అవకాశాన్ని కనుగొనడంలో సహాయపడు తుంది. జాబితా ప్రతిభలో పెట్టుబడి పెడుతున్న మరియు పోటీ ఉద్యోగ మార్కెట్‌లో చురుకుగా నియామకాలు చేస్తున్న సంస్థలను కూడా వెల్లడించింది .

ఈ సంవత్సరం జాబితాలో ఖైతాన్ & కో (#1) అగ్రస్థానంలో ఉంది, తరువాత మేక్ మైట్రిప్ (#2) మరియు శార్దూల్ అమర్ చంద్ మంగళ్‌దాస్ & కో (#3) భారతదేశం అంతటా కెరీర్ అవకాశాలను సృష్టించడంలో చట్టపరమైన మరియు ప్రయాణ రంగాల బలాన్ని ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ చట్టం, ట్రావెల్ మేనేజ్ మెంట్ మరియు రెవెన్యూ విశ్లేషణ వంటి నైపుణ్యాలకు బలమైన డిమాండ్ ఉన్నందున వారు న్యాయవాది,లీగల్ అసోసియేట్, అకౌంట్ మేనేజర్ మరియు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ వంటి బాధ్యతలు కోసం నియామకాలు చేస్తున్నారు. చాలా నియామకాలు ముంబై, గురుగ్రామ్ మరియు ఢిల్లీ-ఎన్ సిఆర్ లలో కేంద్రీకృతమై ఉన్నాయి.

లింక్డ్ఇన్ కెరీర్ ఎక్స్‌పర్ట్ మరియు ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నీరజిత బెనర్జీ మాట్లాడుతూ, "ఈ సంవత్సరం జాబితా జట్లు తక్కువగా ఉన్న, పాత్రలు ఆచరణాత్మకంగా ఉన్న మరియు ప్రత్యక్ష వ్యాపార ప్రభావాన్ని సృష్టించే అవకాశాలు పుష్కలంగా ఉన్న కంపెనీలలో వృద్ధి అవకాశాలను వెల్లడిస్తుంది.

15 కంపెనీలలో పద్నాలుగు కంపెనీలు ముంబై, ఢిల్లీ-ఎన్ సిఆర్ బెంగళూరు మరియు హైదరాబాద్‌లలో ప్రధాన కార్యాలయాలు కలిగి ఉన్నాయి. ముంబై మరియు ఢిల్లీ-NCRలోని న్యాయ సంస్థలు చట్టపరమైన ప్రతిభను చురుకుగా నియమించుకుంటున్నాయి,బెంగళూరులో సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ మరియు ఏఐ అప్లికేషన్ల ఉద్యోగుల కోసం నియామకాలు అధికంగా కనిపిస్తున్నాయి.

హైదరాబాద్‌లో ఫార్మా, సెమీకండక్టర్లు మరియు మీడియా కార్యకలాపాలలో డిమాండ్‌ను కనిపిస్తోంది. డొమైన్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యం మరియు ఈ రంగాలలో ప్రత్యేకంగా నిలిచే బలమైన కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాల మిశ్రమం ఉన్న నిపుణులు ఈ మిడ్సైజ్ కంపెనీలలో ఒకదానిలో ఉద్యోగం పొందడంలో ముందుంటారు" అని అన్నారు.

## గూగూల్ క్లౌడ్ ఉపయోగించి ఏఐతో నిర్మించండి" గూగుల్ వర్క్‌షాప్



హైదరాబాద్, ఏప్రిల్, 2025 : కెఎల్ హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సైబర్ సెక్యూరిటీ రీసెర్చ్ టీమ్ ఇటీవల"గుగూల్ క్లౌడ్ ఉపయోగించి ఏఐతో నిర్మించండి" అనే అత్యధిక ప్రభావం చూపే వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించింది. గుగూల్ డెవలపర్ గ్రూప్స్ (జిడిజి) స్పాన్సర్ చేసిన ఈ కార్యక్రమంలో, గుగూల్ క్లౌడ్ ఉపయోగించి ఏఐ-ఆధారిత సాంకేతికతలతో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిడిజి నిపుణులచే మార్గనిర్దేశం చేయబడిన ఇంటరాక్టివ్ సెషన్లు మరియు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంలో దాదాపు 1462 మంది పాల్గొన్నారు. ఆండ్రాయిడ్, ఫైర్ బేస్, ఫ్లట్టర్ మరియు వివిధ గుగూల్ క్లౌడ్ సేవలలో ఆచరణాత్మక శిక్షణ పొందారు.

వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కార దృశ్యాలను అనుకరించడానికి, విద్యార్థులు తమ అభ్యాసాన్ని పరిశ్రమ సంబంధిత సవాళ్లకు అన్వయించు కోవడానికి వీలు కల్పించడానికి ఈ వర్క్ షాప్ రూపొందించబడింది.

ఈ కార్యక్రమంలో ప్రముఖ జిడిజి వక్తలు పాల్గొన్నారు, వీరిలో అర్షద్ దేవాని, స్టోరబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇండియాబీ ఆండ్రాయిడ్ కోసం గుగూల్ డెవలపర్స్ నిపుణుడు, జిడిజి హైదరాబాద్ లీడ్, డెలివరూలో సీనియర్ ఇంజనీర్, శ్రేయాస్ పాటిల్‌బీ మరియు క్లౌడ్‌లో గుగూల్ డెవలపర్ నిపుణుడు, ప్రిన్సిపల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శ్రీ నీల్ ఘోష్‌లు ఉన్నారు. వీరు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఓపెన్-సోర్స్ అభివృద్ధి మరియు స్కేలబుల్ క్లౌడ్ సొల్యూషన్లలో తమ నైపుణ్యాన్ని పంచుకున్నారు.

"ఏఐ అనేది చర్చనీయాంశం కంటే ఎక్కువబీ ఇది మేము తీసుకునే విధానం. జిడిజితో ఈ భాగస్వామ్యం మా విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల గురించి నేర్చుకోవడమే కాకుండా వాటితో నిర్మించడానికి - ధైర్యంగా ఆలోచించడానికి, ప్రయోగాలు చేయడానికి మరియు ప్రభావవంతమైన పరిష్కారాలను రూపొందించడానికి వేదికను ఇచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా ఆవిష్కరణ స్ఫూర్తి రగిలించడం చూసి మేము గర్విస్తున్నాము, "అని కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ అన్నారు.

## గత ఏడాది 6.4% పెరిగిన విప్రో నికర ఆదాయం

బెంగళూరు, భారతదేశం : ఏప్రిల్ 16, 2025: ప్రముఖ టెక్నాలజీ సర్వీసెస్ మరియు కన్సల్టింగ్ కంపెనీ అయిన విప్రో లిమిటెడ్ , మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి అంతర్జాతీయ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ స్టాండర్డ్స్ (IFRS) కింద ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరంలో పనితీరు పై సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీని పల్లియా మాట్లాడుతూ, "మేము రెండు మెగా డీల్ విజయాలు, పెద్ద డీల్ బుకింగ్ల పెరుగుదల మరియు మా అగ్ర ఖాతాలలో వృద్ధితో FY25ని ముగించాము.

క్లయింట్ సంతృప్తి స్కోర్‌లు మెరుగుపడ్డాయి, బలమైన అమలు మరియు నిశ్చితార్థాన్ని ప్రతిబింబిస్తాయి. మేము మా ప్రపంచ ప్రతిభను మరియు మా కన్సల్టింగ్ మరియు AI సామర్థ్యాలను బలోపేతం చేయడంలో పెట్టుబడి పెట్టడం కొనసాగించాము. స్థిరమైన మరియు లాభదాయకమైన వృద్ధికి కట్టుబడి ఉంటూనే వారితో సన్నిహితంగా భాగస్వామ్యం చేయడంపై దృష్టి సారించింది. అన్నారు.

## టాటా డిజిటల్ పార్టనర్‌గా న్యూ ఎస్‌బిఐ కార్డ్




న్యూఢిల్లీ : దేశపు అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీచేసే సంస్థ అయిన SBI కార్డ్, టాటా డిజిటల్ భాగస్వామ్యంతో ఈరోజు టాటా న్యూ SBI కార్డ్ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

ఈ రకమైన జీవనశైలి సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ అన్ని విభాగాలలో వివేకం గల కస్టమర్లకు ప్రీమియం మరియు అధిక రివార్డింగ్ షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది.

ఈ సహ-బ్రాండెడ్ కార్డ్ టాటా న్యూ ఇన్ఫినిటీ ఎస్ బిఐ కార్డ్ మరియు టాటా న్యూ ప్లస్ ఎస్‌బిఐ కార్డ్ అనే రెండు వేరియంట్‌లలో ప్రారంభించబడింది. కస్టమర్లు ఆన్‌లైన్లో లేదా స్టోర్‌లో మరియు టాటా న్యూ యాప్లో రీడీమ్ చేసుకోగల నియో కాయిన్ రూపంలో దేశీయ మరియు అంతర్జాతీయ వ్యాపారి అవుట్ లెట్‌లలో అన్ని ఖర్చులపై రివార్డ్లను పొందుతారు.

ఎస్‌బిఐ కార్డ్ సిఈఓ శ్రీమతి సలీలా పాండే లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ, "నేటి యుగంలో, అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలతో, కస్టమర్ల జీవనశైలి అవసరాలు మరింత వైవిధ్యంగా మారాయి. మా కస్టమర్ల జీవనశైలి అనుభవాలను మెరుగుపరచడానికి టాటా డిజిటల్ తో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది.

ప్రతి లావాదేవీలో విలువను జోడించే సంపూర్ణ అనుభవం, అసమానమైన ప్రయోజనాలు మరియు అతుకులు లేని కన్వీనియెన్స్ తో షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుందన్నారు.

## పర్యాటక కార్యక్రమాలను ఆవిష్కరించిన జర్మనీ 2025




న్యూఢిల్లీ : జర్మన్ టూరిజం పరిశ్రమ చెప్పుకోదగిన అభివృద్ధిని సాధిస్తోంది, ఈ ఊపును నడపడంలో భారతీయ ప్రయాణికులు కీలక పాత్ర పోషిస్తున్నారు. దేశం సందర్శకుల సంఖ్య పెరుగుదలను చూసింది, ఇది గత సంవత్సరాలతో పోలిస్తే పర్యాటకంలో గణనీయమైన పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. భారతదేశం మరియు జర్మనీల మధ్య బలమైన ఎయిర్ కనెక్టివిటీతో పర్యాటకం గణనీయంగా విస్తరించింది, జనవరి 2019లో నెలవారీ విమానాల సంఖ్య 241 నుండి జనవరి 2025 నాటికి 309కి పెరిగింది, ఇది 28% పెరుగుదలను సూచిస్తుంది.

డైరెక్ట్ ఫ్లైట్ల కోసం పెరిగిన డిమాండ్ భారతీయ పర్యాటకులలో జర్మనీ యొక్క పెరుగుతున్న ఆకర్షణను నొక్కి చెబుతుంది, ఇది మరింత సౌలభ్యం మరియు అతుకులు లేని ప్రయాణ అనుభవాన్ని నిర్ధారిస్తుంది. జర్మన్ నేషనల్ టూరిస్ట్ బోర్డ్) మరియు భారతదేశంలోని జర్మన్ ఎంబసీ ఈరోజు విజయవంతంగా జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి, భారతీయ ప్రయాణికులకు జర్మనీని ప్రధాన గమ్యస్థానంగా హైలైట్ చేసింది. ఈ ఈవెంట్ శృంగార విహారాలు, లీనమయ్యే ప్రకృతితో నిండిన మరియు స్థిరమైన ప్రయాణ అనుభవాలను కోరుకునే వారి కోసం రూపొందించబడిన ప్రత్యేకమైన ఆఫర్లను ప్రదర్శించింది. జర్మనీలో భారతీయ పర్యాటకుల పెరుగుతున్న ఆసక్తిని గుర్తించి, GNTB వారి ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రత్యేకంగా క్యూరేటెడ్ ప్యాకేజీలను ప్రవేశపెట్టింది.

GNTOలో భారతదేశం యొక్క మార్కెటింగ్ & సేల్స్ ఆఫీస్ డైరెక్టర్, రోమిత్ థియోఫిలస్, దేశం యొక్క పెరుగుతున్న విజ్ఞప్తిని నొక్కిచెప్పారు: "జర్మనీ ఆధునిక ప్రయాణీకులను తీర్చడానికి శృంగార పలాయనాలు మరియు సాంస్కృతిక లోతైన డైవ్‌లను అందించడం ద్వారా భారతీయ సంచారాన్ని ప్రేరేపిస్తుంది.

ఇది జంట అయినా శాంతియుతంగా తిరోగమనం కోసం ఎదురు చూస్తున్నది. సుస్థిరత మరియు సాంస్కృతిక సంపదపై మా దృష్టి భారతీయ ప్రయాణికులతో, ముఖ్యంగా శృంగారభరితమైన విడిపోవాలని కోరుకునే వారితో లోతుగా ప్రతిధ్వనిస్తుందని మేము నమ్ముతున్నాము."

లుఫ్తాన్స గ్రూప్‌కు చెందిన మా భాగస్వాములు "భారతదేశంలో ఆరు దశాబ్దాల వారసత్వంతో, భారతీయ మార్కెట్ పట్ల మా నిబద్ధత ఎప్పటిలాగే బలంగా ఉంది.

నేడు, మేము భారతదేశాన్ని యూరప్కు కలుపుతూ 64 వారానికో విమానాలను నడుపుతున్నాము, ఇతర ఆసియా పసిఫిక్ దేశాల కంటే దేశవ్యాప్తంగా మరిన్ని నగరాలకు సేవలందిస్తున్నాము. సంచలనాత్మక లుఫ్తాన్స అల్లెగ్రిస్ ఫస్ట్ క్లాస్ ఉత్పత్తిని ప్రారంభించాలని మా నిర్ణయం. భవిష్యత్తులో, భారతదేశంలో నిరంతర వృద్ధికి అద్భుతమైన అవకాశాన్ని మేము చూస్తున్నామన్నారు.

# గుజరాత్ నుంచే మార్పు మొదలు : రాహుల్ గాంధీ

కేవలం కాంగ్రెస్ మాత్రమే భాజపా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఓడించగలదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన గుజరాత్ పర్యటనలో భాగంగా జిల్లా నాయకులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ వ్యూహాన్ని కూడా ఆయన వెల్లడించారు. మార్పు గుజరాత్ నుంచే మొదలవుతుందని అభివర్ణించారు. పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రంలో కొత్త నాయకత్వం వస్తుందని పేర్కొన్నారు. ఈ అంశంపై పార్టీ అధ్యక్షుడు ఖర్గే సహా సీనియర్లు మొత్తం కొన్ని నెలల నుంచి చర్చిస్తున్నట్లు వెల్లడించారు. "ప్రస్తుతం జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం మాత్రమే కాదు. భాజపా, ఆర్ఎస్ఎస్‌ను ఓడించగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని ప్రజలకు తెలుసు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. పార్టీలోనే నాయకుల మధ్య నెలకొన్న వర్గపోరు, స్థానిక నాయకులకు టికెట్లు రాకుండా చేయడం వంటివి ఆందోళనకరమన్నారు. పార్టీలో మార్పులు తీసుకురావడం అవసరమని తాము భావిస్తున్నట్లు రాహుల్ వెల్లడించారు.

**నాయకత్వం అలా ఉండాలి :** ఇక పార్టీ నాయకత్వ పాత్ర ఎలా ఉండాలో రాహుల్ వివరించారు. "రెండు రకాల హీరోలు ఉంటారు. ఒకరు పోటీలకు.. మరొకరు పెళ్లిళ్లకు. కాంగ్రెస్ పార్టీ పెళ్లి హీరోలను రేసులకు.. రేసుల హీరోలను పెళ్లిళ్లకు పంపుతోందని చాలా మంది నాతో చెప్పారు. ఈ హీరోలను గుర్తించి ముందు వేరుచేయాలి. జిల్లాల్లో పార్టీని స్థానికంగానే నడిపించాలి. ఆర్గనైజేషన్‌కు.. అభ్యర్థులకు మధ్య బలమైన సంబంధాలుండేట్లు చూసుకోవాలి"అని రాహుల్ పేర్కొన్నారు. ఎవరికి తగిన పాత్ర వారికి కేటాయించాలని ఆయన నొక్కిచెప్పారు. అహ్మదాబాద్ నుంచి సీనియర్ నాయకులు వచ్చినప్పుడు కొందరు హడావుడి చేసి ఆ తర్వాత జాడ లేకుండా పోతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అభియోగపత్రం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ సమయంలో రాహుల్ గుజరాత్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకొంది.



# హిందూ ట్రస్టుల్లో ముస్లింలను నియమిస్తారా?

- 'వక్ఫ్' కేసు విచారణలో సుప్రీంకోర్టు
- ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించిన న్యాయస్థానం
- సమయం కోరిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- కొన్ని నిబంధనలపై స్టే ఇవ్వనున్నట్లు తెలిపిన ధర్మాసనం

న్యూఢిల్లీ : వక్ఫ్ చట్ట సవరణ కేసులో సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. వివాదాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం విచారణ జరిపింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది.

'సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయి. వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం..అయితే ఇది దుర్వినియోగమైంది. అయితే నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు కూడా ఉన్నాయి. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా. పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా. ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమిలోనే ఉందని అంటున్నారు. చారిత్రక, పురావస్తు ఆస్తులను వక్ఫ్గా ప్రకటించడానికి వీలు లేదు' అని పేర్కొన్నారు.

పిటిషనర్ల తరఫున తొలుత వాదనలు వినిపించిన కపిల్ సిబల్, వక్ఫ్ సవరణ చట్టంలోని అనేక నిబంధనలు ఆర్టికల్ 26ను ఉల్లంఘించేలా ఉన్నాయని సుప్రీంకోర్టుకు తెలిపారు. అనంతరం వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎంతో కసరత్తు చేశాక వక్ఫ్ సవరణ చట్టాన్ని రూపొందించినట్లు చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై జేపీసీ 38 సమావేశాలు నిర్వహించినట్లు వివరించారు. సుమారు 98.2లక్షల విజ్ఞప్తులను పరిశీలించిందన్నారు. వక్ఫ్ బిల్లును పార్లమెంటు ఉభయసభలూ ఆమోదించాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సీజేఐ, హిందూ ట్రస్టుల్లో ముస్లింలను నియమిస్తారా? అని ప్రశ్నించారు. వందల ఏళ్ల నాటి వక్ఫ్ ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. వక్ఫ్ సవరణ చట్టంలోని కొన్ని నిబంధనలపై స్టే ఇవ్వనున్నట్లు తెలిపిన ధర్మాసనం, గురువారం మధ్యంతర ఉత్తర్వులను ప్రకటించనున్నట్లు పేర్కొంది.

వక్ఫ్ బిల్లు పిటిషన్ల విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. "సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయి. వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం. ఇది పలు మార్లు దుర్వినియోగమైంది. అయితే నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు కూడా ఉన్నాయి. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా. పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా. ఢిల్లీ హైకోర్టు



కూడా వక్ఫ్ భూమిలోనే ఉందని అంటున్నారు. చారిత్రక, పురావస్తు ఆస్తులను వక్ఫ్గా ప్రకటించడానికి వీలు లేదు' అని ధర్మాసనం తేల్చి చెప్పింది. "చాలా కాలంగా అక్కడ ఉన్న 'వక్ఫ్ బై యూజర్'లను మీరు ఎలా నమోదు చేస్తారు? వారి వద్ద ఏ పత్రాలు ఉంటాయి? అది ఏదో రద్దుకు దారితీస్తుంది. అవును, కొంత దుర్వినియోగం ఉంది. కానీ నిజమైనవి కూడా ఉన్నాయి. నేను ప్రివీ కౌన్సిల్ తీర్పులను పరిశీలించాను. 'వక్ఫ్ బై యూజర్' గుర్తించబడింది. మీరు దానిని రద్దు చేస్తే, అది సమస్య అవుతుంది" అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా బీఆర్ గవాయ్

- మే 14న బాధ్యతలు స్వీకరించనున్న గవాయ్
- కేజీ బాలకృష్ణన్ తర్వాత రెండో దళితుడిగా రికార్డ్



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా మే 13న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో తదుపరి చీఫ్ జస్టిస్‌గా గవాయ్ పేరును కొలీజియం ప్రాతిపాదించింది. ఇక మే 14న భారత ప్రధాన న్యాయమూర్తిగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ గవాయ్ నవంబర్‌లో పదవీ విరమణ చేయనున్నారు. దాదాపు ఆరు నెలల పాటు భారత ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించనున్నారు. 2007లో దేశంలోని అత్యున్నత న్యాయ పదవికి పదోన్నతి పొందిన జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన రెండవ దళితుడిగా గవాయ్ రికార్డ్ సృష్టిస్తున్నారు.

## క్రిప్టో నియంత్రణ చట్టం కోరుతూ పిటిషన్

### విచారణకు సుప్రీం నో



దిల్లీ: క్రిప్టో కరెన్సీల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో ఆదేశాలు జారీ చేయలేమని పేర్కొంది. క్రిప్టో కరెన్సీలపై దేశవ్యాప్తంగా అనేక ఫిర్యాదులు దాఖలయ్యాయని పిటిషనర్ల తరఫు న్యాయవాది పేర్కొన్నారు. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం ముందు ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. క్రిప్టో కరెన్సీలను నియంత్రించడానికి ఎలాంటి చట్టాలు లేనందున.. కేంద్రానికి, ఇతర సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్లు కోరుతున్నారని ధర్మాసనం పేర్కొంది. అయితే..ఇది విధాన రూపకర్తల పరిధిలోని అంశమని.. తాము ఆదేశాలు ఎలా జారీ చేయగలం? అని కోర్టు ప్రశ్నించింది. ఇలాంటి అంశాల్లో తాము కేంద్రాన్ని నిర్దేశించలేమని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం ముందు వాదనలు వినిపించాలని పిటిషనర్లకు కోర్టు సూచించింది. క్రిప్టో కరెన్సీలను నియంత్రించడానికి, సంబంధిత నేరాలను సమర్థవంతంగా దర్యాప్తు చేయడానికి ఒక యంత్రాంగంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది జనవరిలో సుప్రీంకోర్టుకు నివేదించిన విషయం తెలిసిందే.

# అమెరికా సుంకాల వేళ.. తొలి త్రైమాసికంలో చైనా ఆర్థిక వృద్ధి 5.4 శాతం



అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రమవుతోంది. ఇరుపక్షాలు టారిఫ్‌లతో విరుచుకుపడుతున్నాయి. అయితే.. అమెరికా కొత్త సుంకాల వేళ తమ ఆర్థికవృద్ధి మెరుగ్గానే ఉందని చైనా ప్రకటించింది. మొదటి త్రైమాసికంలో తమ ఆర్థిక వ్యవస్థ అంచనా వేసిన 5.4 శాతం వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించింది. అగ్రరాజ్యం కొత్త సుంకాలను విధించకముందే ఎగుమతిదారులు వస్తు సరఫరాలను పెంచడంతో ఇది సాధ్యమైందని పేర్కొంది.

"ప్రాథమిక అంచనాల ప్రకారం.. మొదటి త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి స్థిర ధరల వద్ద 5.4 శాతం పెరిగింది" అని బీజింగ్ నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ వెల్లడించింది. అంతకుముందు ఏఎఫ్‌పీ అంచనా వేసిన 5.1 శాతం కంటే ఇది ఎక్కువకావడం గమనార్హం.

పారిశ్రామిక ఉత్పత్తి కూడా తొలి త్రైమాసికంలో 6.5 శాతం పెరిగింది. ఇది 2024 చివరి మూడు నెలల్లో 5.7 శాతంగా ఉంది. ఇక కీలకమైన రిటైల్ అమ్మకాలు గత ఏడాదితో పోల్చితే 4.5 శాతం పెరిగినట్లు ఎన్‌బీఎస్ వెల్లడించింది. అయితే.. ప్రపంచ ఆర్థిక వాతావరణం మరింత సంక్లిష్టంగా, తీవ్రంగా మారుతోందని.. వృద్ధిని పెంచడం అవసరమని బీజింగ్ పేర్కొంది. అమెరికా-చైనాల మధ్య టారిఫ్‌ల యుద్ధం తీవ్రమవుతున్న విషయం తెలిసిందే. ట్రంప్ ఇటీవల పలు దేశాలపై పరస్పర సుంకాలు ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం యూఎస్‌తో వాణిజ్యఒప్పందం కుదుర్చుకునేందుకు కొన్ని దేశాలు సిద్ధమయ్యాయి. దీంతో ప్రతిఘటించని దేశాలకు టారిఫ్‌ల నుంచి 90 రోజుల విరామం కల్పించారు. అయితే, చైనా మాత్రం అందుకు విరుద్ధంగా అమెరికా వస్తువులపై సుంకాల శాతాన్ని పెంచుకుంటూ వచ్చింది. దీంతో చైనా వస్తువులపై ట్రంప్ 145 శాతం సుంకం విధించగా.. డ్రాగన్ కూడా అగ్రరాజ్యం వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో ఇరుదేశాల మధ్య ట్రేడ్ వార్ మొదలైంది.

మరోవైపు ఇరు దేశాలు భారీగా పరస్పర సుంకాలు ప్రకటించుకున్న నేపథ్యంలో తమ దేశంలోని అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడం కూడా చైనా నిలిపివేసింది. ఈక్రమంలో వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలకు రావాల్సింది చైనానే అని, తమకు ఆ అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

## భారత్‌కు రానున్న జేడీ వాన్స్



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించ నున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగ నుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం దిల్లీ, జైపుర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్- అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

## ఇజ్రాయెల్ మిస్ ఫైర్.. సొంత ప్రజలపై బాంబు



హమాస్‌ను తుదముట్టించే లక్ష్యంతో ఏడాదిన్నరకాలంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. గాజాపై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన ఫైటర్ జెట్ జారవిడిచిన బాంబు సొంత ప్రజలు నివసిస్తోన్న ప్రాంతంలో పడింది. గాజా సరిహద్దులో ఇజ్రాయెల్ ప్రజలు నివసించే నిర్ యిట్జాక్ ప్రాంతంలో ఐడీఎఫ్ యుద్ధవిమానం బాంబు జారవిడించింది. "గాజా మిషన్ నిమిత్తం వెళ్తోన్న విమానం నుంచి బాంబు జారిపడిపోయింది. సాంకేతిక తప్పిదం కారణంగా అలా జరిగింది" అని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో అంగీకరించింది.

ఇజ్రాయెల్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం.. యిట్జాక్ ప్రాంతంలో 550 మంది ప్రజలు నివసిస్తున్నారు. అయితే వీరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలుస్తోంది. గాజాలో నెతన్యాహు పర్యటించిన తరుణంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా.. ఆ పర్యటన వేళ నెతన్యాహు తన సైన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. "హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. బందీలను అందరినీ విడుదల చేయాలని మేం ఒత్తిడి చేస్తున్నాం. మా యుద్ధ లక్ష్యాలన్నీ సాధించుకోవాలని పోరాడుతున్నాం" అని వ్యాఖ్యానించారు.

## చైనాపై అమెరికా ఆగ్రహం.. 245 శాతానికి దిగుమతి సుంకం



అమెరికా- చైనా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో మరోసారి యూఎస్‌పంజా విసిరింది. డ్రాగన్ కంట్రీ దిగుమతి వస్తువులపై 245 శాతానికి పైగా సుంకాన్ని పెంచేశాడు డొనాల్డ్ ట్రంప్.. తమ వస్తువులపై ప్రతీకారంగా చైనా విధించిన దిగుమతి సుంకాలతోనే ఈ చర్యలకు దిగినట్లు తెలిపారు. యూఎస్ ఫస్ట్ ట్రేడ్ పాలసీ విధానంలో భాగంగా.. తాజాగా, అన్ని దేశాలపై ట్రంప్ దిగుమతి సుంకాన్ని పెంచాడు. కానీ, చైనాపై మాత్రం ఆ పెంపు మరీ ఎక్కువగా ఉంది. ఇక, అమెరికా దిగుమతి సుంకాన్ని పెంచడంతో.. రెండు రోజుల క్రితం చైనా కూడా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా సంస్థ బోయింగ్ ఉత్పత్తి చేస్తున్న విమానాలను కొనుగోలు చేయొద్దని తమ దేశ ఎయిర్‌లైన్స్ సంస్థలకు డ్రాగన్ కంట్రీ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, బోయింగ్ సంస్థ నుంచి విడిభాగాలు కూడా కొనుగోలు చేయరాదు అని చైనా తమ దేశ ఎయిర్‌లైన్స్ కంపెనీలకు పేర్కొనింది. ఈ ప్రకటన వెలువడిన తర్వాత రోజే అమెరికా ప్రతీకార చర్యలకు దిగింది. బీజింగ్ నుంచి ఇంపోర్ట్ అయ్యే అన్ని వస్తువుల మీద 245 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు వైట్‌హౌజ్ ప్రకటించింది.

## అమిత్ షాను ప్రధాని మోడీ నియంత్రణలో పెట్టాలి...!



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వక్ఫ్ చట్టంపై చెలరేగిన హింసతో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. ఈ సందర్భంగా ఇవాళ ముస్లిం సంఘాల నేతలతో సీఎం మమతా బెనర్జీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టంపై జరిగిన హింస "ప్రణాళిక ప్రకారం" జరిగిందని పేర్కొనింది. బంగ్లాదేశ్‌కు రోహింగ్యాలను రాష్ట్రంలోకి అనుమతించడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీఎస్ఎఫ్ దళాలు కుట్ర పన్నాయని ఆరోపించింది. అయితే, వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పోరాటంలో తమ పార్టీ ముందంజలో ఉందని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి తెలిపింది. ఇక, ముస్లిం ప్రజలు శాంతియుత నిరసనలు చేపట్టాలని మమతా బెనర్జీ కోరింది.

# చికుబుకు రైలుకు 172 ఏళ్లు.. మూడు ఇంజిన్లతో తొలిరైలు!



దేశంలో నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు సేవలందిస్తోన్న భారతీయ రైల్వే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టింది. 1853 ఏప్రిల్ 16న ముంబయి నుంచి ఠాణెకు మొదలైన ఈ రైలు దేశంలో తొలిసారి ప్యాసింజర్ రైలుగా చరిత్రలో నిలిచిపోయింది. నేటితో 172 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో వీటి ప్రారంభం గురించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తొలిరైలు మూడు ఇంజిన్లతో బయలుదేరిన విషయాన్ని గుర్తుచేశారు.

"172 సంవత్సరాల క్రితం, 1853 ఏప్రిల్ 16న మూడు ఇంజిన్లతో కూడిన తొలి రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. ఆ రోజు ముంబయిలో చరిత్రాత్మకమైంది. ఆ రోజు అక్కడ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మధ్యాహ్నం 3.35గంటలకు 14 కోచ్‌లతో కూడిన రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. 21 తుపాకీలతో సెల్యూట్ చేశారు. ఆహ్వానం ఉన్న 400 మంది అందులో ప్రయాణించారు. సింధ్, సుల్తాన్, సాహెబ్ పేర్లు కలిగిన మూడు ఇంజిన్లతో రైలు ప్రారంభమైంది. 34 కి.మీ దూరాన్ని 1 గంట 15నిమిషాల్లో చేరుకుంది. అప్పటి నుంచి భారతీయ రైల్వే సేవలు అందిస్తూనే ఉంది" అని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తొలి రైలు వెళ్తున్న చిత్రంతోపాటు ఇటీవల దేశంలో నిర్మించిన మూడు అద్భుత రైల్వే వంతెనల ఫొటోలను ఆయన పోస్టు చేశారు.

# అప్పుడు నేను జైల్లో ఉన్నా: 'రా' మాజీ చీఫ్ ఆరోపణలపై ఫరూక్

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాపైకి పోరాడినా లోలోపల కేంద్రానికి మద్దతిచ్చారని మాజీ రా చీఫ్ ఏఎస్ దౌలత్ చేసిన వ్యాఖ్యలను ఫరూక్ అబ్దుల్లా కొట్టిపడేశారు. తనపై చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని..కేంద్రం జమ్మూ కశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేసినప్పుడు తాను జైల్లో ఉన్నానని స్పష్టం చేశారు.

జమ్మూకు ప్రత్యేక హోదా తీసుకురావడానికి తమ పార్టీ ఎంత కృషి చేస్తోందో ఇక్కడి ప్రజలకు తెలుసని అన్నారు. తనను నిజంగా స్నేహితుడిగా భావిస్తే ఇటువంటి అబద్ధపు ఆరోపణలు చేసేవారు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా 1996లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఎవరిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయనను తాను అడిగినట్లు పుస్తకంలో రాశారని ఇవన్నీ అతడి చౌకబారు చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన పుస్తక విక్రయాలను పెంచుకునేందుకే పుస్తకం నిండా ఇటువంటి అసబద్ధమైన ఆరోపణలు చేశారని విమర్శించారు.

'ద చీఫ్ మినిస్టర్ అండ్ ద స్పై' పేరుతో విడుదలైన తన పుస్తకంలో మాజీ రా చీఫ్ ఏఎస్ దౌలత్.. ఫరూక్ అబ్దుల్లా గురించి కీలక విషయాలు వెల్లడించారు. "బహిరంగ సభల్లో ఫరూక్ అబ్దుల్లా.. మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించేవారు. కానీ, లోపల మాత్రం ఆయన కేంద్రానికి మద్దతుగా



ఉండేవారు. ఎన్నోసార్లు మోదీ సర్కార్ చర్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ బిల్లుకు మద్దతు తెలపడంలో తప్పేంటి..? దీనిపై మనమెందుకు విశ్వాసం ఉంచకూడదు" అని తనతో అన్నారని పేర్కొన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఆరోపణలను కొట్టివేసినప్పటికీ.. జమ్మూకశ్మీర్‌లోని ప్రతిపక్షాలు దౌలత్ మాటలు నిజమే అయ్యుంటాయని అనుమానం వ్యక్తం చేశాయి. ఫరూక్‌కు ఆయన సన్నిహితుడని..మాజీ సీఎంకు సంబంధించిన విషయాలన్నీ ఆయనకు తెలుసని అన్నాయి.

## ఈడీని రద్దు చేయాలి: అఖిలేశ్ యాదవ్



కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏర్పాటు అయ్యిందని, ఇప్పుడు అదే సంస్థ నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటోందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పేర్కొన్నారు. ఆర్థిక సంబంధిత నేరాలను దర్యాప్తు చేసేందుకు ఇతర ఏజెన్సీలు ఉన్న నేపథ్యంలో ఈడీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒడిశాలో పర్యటనలో ఉన్న అఖిలేశ్.. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జిషీటు దాఖలును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నిరసనలు చేస్తుండడంపై ఇలా స్పందించారు.

"నేషనల్ హెరాల్డ్ కంటే ఈడీ గురించి మాట్లాడుతా. ఈడీని ఏర్పాటు చేసింది కాంగ్రెస్. కానీ, అదే సంస్థతో ఇప్పుడు ఆ పార్టీ ఇబ్బందులు పడుతోంది. ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేసేందుకు ఇన్‌కమ్‌టాక్స్ డిపార్టుమెంట్ వంటి అనేక సంస్థలు ఉన్నాయి. అందుకే ఈడీ అవసరం లేదు. దాన్ని రద్దు చేయాలి" అని అఖిలేశ్ యాదవ్ పేర్కొన్నారు. భాజపా నేతృత్వంలో డబుల్ ఇంజిన్ మోడల్ ఏమేరకు విజయం సాధించిందని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. యూపీలో రెండు ఇంజిన్లు వేర్వేరు లైన్లలో వెళ్తున్నాయని విమర్శించారు. ఒడిశాలో ఏం జరుగుతోందనే విషయం తనకు తెలియదన్న ఆయన.. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలు చూపడం లేదన్నారు.

# "బీజేపీలో ఉంటే.. పరిస్థితి వేరేలా ఉండేది" రాబర్ట్ వాద్రా కీలక వ్యాఖ్యలు

- రెండో ఈరోజు ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా
- గురుగ్రామ్ భూమి కేసుకు సంబంధించి ఈడీ విచారణ
- విచారణ తర్వాత మీడియాతో మాట్లాడిన రాబర్ట్ వాద్రా
- తన కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేస్తుందని ఆరోపణ



గురుగ్రామ్ భూమి కేసుకు సంబంధించి వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా బుధవారం వరుసగా రెండో రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు హాజరయ్యారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలోనికి వెళ్లారు. 2008 హర్యానా భూ ఒప్పందం, మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాను ఈడీ విచారిస్తోంది. మంగళవారం దాదాపు ఐదు గంటల పాటు విచారించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన వాంగ్మూలాలను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. బుధవారం కూడా వాదనలు కొనసాగాయి. ఈ సందర్భంగా రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడారు. తాను బీజేపీ లో ఉండి ఉంటే.. పరిస్థితి వేరేలా ఉండి అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

నిత్యం ప్రజల కోసం పోరాడే గాంధీ కుటుంబంలో తాను భాగమని రాబర్ట్ వాద్రా తెలిపారు. దాంతో సహజంగానే తనను, తన కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై కూడా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని.. అధికార పార్టీ ఎంతగా ఇబ్బంది పెడితే.. తాము అంతగా బలపడతాన్నారు. తమకు ఎదురయ్యే ప్రతిసవాలును దాటుకొని ముందుకు వెళతామని స్పష్టం చేశారు. కానీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపే వారిపై ఒత్తిడి తెచ్చేందుకు వాటిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సంస్థలపై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. నేను బీజేపీ పార్టీలో ఉండి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. ప్రజలు తనతో ఉన్నారని.. రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారన్నారు.



# అమరావతిలో నాలుగు టవర్ల నిర్మాణానికి టెండర్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం ( ) నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరవనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది. ఈ టెండర్ రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు, ఏడీబీ, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు రుణాలుగా సమకూర్చాయి.

ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటి విడత రుణంతోనే సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి

**● నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటాం ● రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించండి... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వండి ● రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన ముఖ్యమంత్రి ● గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించాం : సీఎం చంద్రబాబు ● 16వ ఆర్థిక సంఘానికి స్వయంగా స్వాగతం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని సీఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

**ఆర్థిక సంఘానికి సాదర స్వాగతం :** రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు.

**గత ప్రభుత్వంలో ఐదేళ్లూ తీవ్ర నష్టం :** 2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సీఎం వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం అందించాలని కోరిన సీఎం...రాష్ట్రంలో నెలకొన్ని ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా కేంద్రం కేటాయింపులు జరిపేలా సిఫారసులు చేయాలని సీఎం విన్నవించారు.

**పనగారియా సేవలు ఎంతో విలువైనవి :** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన దేశానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. పనగారియా నీతి ఆయోగ్‌లో పని చేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫారసు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను అని సిఎం అన్నారు.

**మోదీ నాయకత్వంలో దేశ ముఖచిత్రం మారుతోంది :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం... 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా అని సిఎం అన్నారు.

**4 సార్లు సీఎంగా చేసినా ఇన్ని సవాళ్లు చూడలేదు :** నేను ప్రస్తుతం నాలుగవ సారి సీఎంగా ఉన్నాను. కానీ ఇన్ని సవాళ్లు, ఇన్ని ఆర్థిక కష్టాలు ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకత్వానికి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్ లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ.....సుపరిపాలన అందిస్తున్నాం. ఇలాంటి సమయంలో...ఈ రోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే...రేపు పుంజుకుని మాకున్న బలం ద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మా వంతు పాత్ర పోషిస్తాం. తద్వారా దేశ నిర్మాణంలో ముఖ్యమైన రాష్ట్రంగా నిలుస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు, ఉద్యోగ కల్పనకు అవసరమైన పెట్టుబడులు సాధించేందుకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదంతో...స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానంతో మేం పని చేస్తున్నాంఅని ముఖ్యమంత్రి వివరించారు.

**వాట్సాప్ గవర్నెన్స్‌కు హ్యాట్సాఫ్ :** అనంతరం వివిధ అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగరియా అడిగారు... ఇంకా లేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్టుపై వివరిస్తామని సీఎం తెలిపారు. ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి... నేటికి ఎంతో అభివృద్ధి చెందిందని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

**16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ :**

**ఏపీ వృద్ధికి అనుకూలతలు :** అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ–చెన్నయ్, చెన్నయ్–బెంగళూరు, బెంగళూరు–హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది.

**స్వర్ణాంధ్ర–2047 విజన్ :** భారతదేశాన్ని 2047 కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వర్ణాంధ్ర–2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.

**వినూత్న కార్యక్రమం పీ4 :** జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను...అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకునే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించాం.

**స్వర్ణాంధ్ర – 2047 లక్ష్యాలు :** ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. అలాగే తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

**రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం :** ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 2028–29 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది.

**2014–15 నాటికి వివిధ రంగాల వాటా :** 2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.

**2023–24 నాటికి వివిధ రంగాల వాటా :** 2023–24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26 శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతం ఉంటే, భారతదేశంలో 54 శాతం, తెలంగాణలో 67 శాతం ఉంది.

**ప్రధాన ఆదాయ వనరు లేదు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది.

**గత ప్రభుత్వ హయాంలో కోలుకోలేని నష్టం :** గత ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఐదేళ్లు నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రానికి ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. 2014 – 2019 మధ్య 13.49 శాతం సరాసరి వృద్ధి వుంటే... 2019–2024 మధ్య సరాసరి వృద్ధి 10.32 శాతానికి పడిపోయింది.

**జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయం తక్కువ :** దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాలతో పోల్చుకుంటే జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల శాతం ఏపీలో తక్కువుగా ఉంది. ఏపీలో 6.48 శాతం ఉంటే, తెలంగాణలో 9.51 శాతం, కేరళలో 8.49 శాతం, మహారాష్ట్రలో 7.93 శాతంగా ఉంది.

**విభజనతో నష్టం–పంపకాలు పెండింగ్ :** విభజనతో జాతీయ సంస్థలు, విద్య–వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

**తలసరి ఆదాయంలోనూ తలకిందులు :** రాష్ట్రం విడిపోయే నాటికి 2014–15లో ఏపీ తలసరి ఆదాయం రూ.93,903 ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉండేది. మొదటి ఐదేళ్ల మా పాలనలో ఏపీలో తలసరి ఆదాయం 13.21 శాతం పెరిగి 2019కి రూ.1,54,031కు చేరుకుంది. అదే కాలానికి తెలంగాణలో 13.37 శాతం పెరిగి రూ.2,09,848 అయ్యింది. 2019–24 మధ్య ఏపీలో తలసరి ఆదాయ వృద్ధి 9.18 శాతానికి పడిపోయింది. తెలంగాణలో మాత్రం 11.45 శాతం నమోదైంది. దీంతో 2023–24లో ఏపీ తలసరి ఆదాయం రూ.2,37,951, తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,56,56 నమోదైంది.

# అందరి సహకారంతో ఆర్థికవృద్ధిలో 2వ స్థానం

**● తయారీ రంగంలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం! ● ఐటి హబ్‌గా విశాఖ, ఐటి రంగంలో 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం ● అమరావతి ఆర్థిక వృద్ధి కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది ● పి-4 అమలుకు సిఐఐ తమవంతు సహకారం అందించాలి ● సిఐఐ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిఏడాదిలోనే రాష్ట్రప్రజలు, పరిశ్రమదారులు, అధికార యంత్రాంగం అందరి సహకారంతో ఆర్థిక వృద్ధి రేటు (జిఎస్ డిపి)లో దేశంలో 2వస్థానాన్ని సాధించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఆంధ్రప్రదేశ్ శాఖ (సిఐఐ–ఎపి) తొలి జాయింట్ కన్సల్టేటివ్ ఫోరం సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... దేశంలోనే ఎపిలో అతితక్కువ కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండేలా చర్యలు తీసుకుంటామని, రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమలస్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమదారులు కోరిన విధంగా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పై దృష్టిసారిస్తామని చెప్పారు. విశాఖపట్నాన్ని ఐటి హబ్ గా తయారుచేసేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని, ఐటి రంగంలో రాబోయే అయిదేళ్లలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. విశాఖపట్నానికి పెద్దఎత్తున గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, డాటా సెంటర్లు రాబోతున్నందున, వీటికి అవసరమైన గ్రీన్ పవర్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. విశాఖ నగరం ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అవతరిస్తుందని, ఇందులో ఐటి కీలకపాత్ర వహించనుందని తెలిపారు.

**రూ.83వేల కోట్ల ఎఫ్ డిఐ ల లక్ష్యం**

తయారీ రంగంలో 30లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాం, రాష్ట్రాన్ని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడం ద్వారా స్వర్ణాంధ్ర ప్రదేశ్, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి సిఐఐ తమవంతు సహకారం అందించాలని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చే దిశగా ఎపి ప్రభుత్వం ఇప్పటికే తమ ప్రయాణాన్ని ప్రారంభించింది, ఇందులో భాగంగా 15 కీలక విధానాలను ప్రకటించింది. తయారీ రంగంలో ఈ ఏడాది రూ.83వేల కోట్ల ఎఫ్ డిఐలను రాబట్టడంతోపాటు ఎగుమతులను రెట్టింపు చేయాలన్నది మా లక్ష్యం. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉగాది రోజున ప్రారంభించిన పి–4 కార్యక్రమానికి సిఐఐ తమవంతు సహకారం అందించాల్సిందిగా కోరుతున్నాం.

**ఆర్థిక వృద్ధి కేంద్రంగా అమరావతి**

అమరావతి రాజధాని ఆర్థికవృద్ధి కేంద్రంగా అవతరించి స్వర్ణాంధ్ర సాధనలో టెక్నాలజీ, విద్య, ఆర్థిక, క్రీడలు, ఆరోగ్యం, ఎలక్ట్రానిక్స్, పర్యాటకం, న్యాయసేవలు వంటివి కీలకపాత్ర పోషించబోతున్నాయి. భవిష్యత్తులో అమరావతిని ఆర్థికవృద్ధి, మానవవనరుల అభివృద్ధి, ఇన్నోవేషన్స్ కు అనుకూల పర్యావరణ వ్యవస్థగా తీర్చిదిద్దబోతున్నాం. అమరావతిని శక్తివంతమైన నగరంగా నిలిపేందుకు టెక్నాలజీ, హెల్త్ కేర్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, టూరిజం రంగాల్లో ఎఐ సిటీ, మెడిసిటీ, క్వాంటమ్ వ్యాలీ, రింగ్ రోడ్డు, బౌద్ధ సర్క్యూట్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఇందులో భాగస్వాములయ్యే పరిశ్రమదారులకు అవసరమైన సహాయ,



సహకారాలు అందించి వ్యాపారనిర్వహణ వేగాన్ని పెంచడమే కన్సల్టేటివ్ ఫోరం ప్రధాన లక్ష్యం. ఏరోస్పేస్ డిఫెన్స్, ఆటోమొబైల్స్ ఆటో కాంపోనెంట్స్, రసాయనాలు పెట్రోకెమికల్స్, ఫార్మా లైఫ్ సైన్సెస్, పునరుత్పాదక శక్తి , వ్యవసాయం ఆహార శుద్ధి, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, భవన నిర్మాణ సామగ్రి ఖనిజ ఆధారిత పరిశ్రమలు వంటి వాటికి సంబంధించి రంగాల వారీగా కోఆర్డినేటర్లను నియమించామని మంత్రి లోకేష్ చెప్పారు. ఇకపై ప్రతి రెండునెలలకు ఒకసారి జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

**యువత ఉపాధికి చేయూతనిస్తాం**

సిఐఐ ఆంధ్రప్రదేశ్ శాఖ చైర్మన్ గన్నమని మురళీకృష్ణ మాట్లాడుతూ...భారతీయ పరిశ్రమల సమాఖ్య (), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో విజయవాడలో మోడల్ కెరీర్ సెంటర్‌ను () ఏర్పాటు చేసింది. ఇది యువత వృత్తిపరమైన కౌన్సెలింగ్, సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నియామక కార్యక్రమాలకు కేంద్రంగా పనిచేస్తుంది. ఇందులో 5వేలమందికి శిక్షణ ఇస్తున్నాం. సిఐఐ నిరంతర పర్యవేక్షణతో ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ఎంసిసి తమవంతు సహకారం అందిస్తుంది. ఎంసిసి తన కార్యక్రమాలను పొరుగు జిల్లాలకు కూడా విస్తరించాలని భావిస్తోంది, అక్కడ వృత్తి మార్గదర్శకత్వం, నిరుద్యోగం, పరిమిత వనరులకు సంబంధించిన సవాళ్లు కొనసాగుతున్నాయి. స్థానిక యువత కోసం అన్ని పరిశ్రమలలో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మావంతు సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ . యువరాజ్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలశాఖ సీనియర్ అధికారులు ముఖేష్ కుమార్ మీనా, సురేష్ కుమార్, జయలక్ష్మి, సిఐఐ చైర్మన్ గన్నమని మురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఎస్.నరేంద్రకుమార్, మాజీ చైర్మన్లు గుంటూరు శివశంకర్, డి.రామకృష్ణ, జెవిఎస్ఆర్ కె ప్రసాద్, నీరజ్ శారద, దాట్ల తిరుపతిరాజు, ఆర్ వివిఎస్ రుద్రరాజు, సురేష్ చిట్టూరి, విజయ్ నాయుడు గల్లా, పుష్పిత్ గార్గ్, సిఐఐ తిరుపతి రీజియన్ చైర్మన్ ఓబులాపల్లి జగన్నాథ్, వైస్ చైర్మన్ ఎస్ పి రాజేంద్రన్, విజయవాడ రీజియన్ చైర్ పర్సన్ వి.నాగలక్ష్మి, వైస్ చైర్మన్ అభినవ్ కోటగిరి, విశాఖపట్న రీజియన్ చైర్మన్ డివిఎస్ నారాయణరాజు, వైస్ చైర్మన్ జి.కృష్ణమోహన్, సిఐఐ ఐడబ్ల్యుఎన్ పాస్ట్ చైర్ పర్సన్ రమాదేవి గౌరినేని, మెంబర్ అవినాష్ చిలుకూరి, కన్వీనర్ (ఇన్ ఫ్రా లాజిస్టిక్స్) జి.సాంబశివరావు, ఆహ్వానితులు రాచూరి కనకారావు, సిఐఐ సదరన్ రీజనల్ డైరక్టర్ ఎన్ఎంపి జయేష్, సిఐఐ ఎపి హెడ్ బి.శ్రీనివాస్ సతీష్, విజయవాడ రీజియన్ హెడ్ చందన్ పట్నాయక్, డిప్యూటీ డైరక్టర్ జెస్సి ఎ ఇనపర్తి, ఎగ్జిక్యూటివ్ లు సివి రమేష్, యు.ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సమాజంలోని దురాచారాలు, మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమండ్రలో 1848 ఏప్రిల్ 16న జన్మించిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చారని, బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన పిల్లలను అగ్రవర్ణాల పిల్లలతో కలిపి ఉచితంగా విద్యాబోధన చేసేవారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు. తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయిందన్నారు. సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు 130 కి పైగా గ్రంథాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర , సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. కందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషి చేద్దామన్నారు. నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని, ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# రాజ్యసభ ఉప ఎన్నికకు షెడ్యూల్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీ లన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

# గ్రామీణాభివృద్ధిశాఖలో పదోన్నతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామీణాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న ఉపాధి సిబ్బందికి పదోన్నతుల కోసం చర్యలు ప్రారంభించారు. సీనియారిటీ జాబితా రూపొందించి పదోన్నతులు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. . వారి డిమాండ్లలో ప్రధానమైన బదిలీలు ఇప్పటికే పూర్తి చేశారు. ఇప్పుడు వారి అర్హత, అనుభవాన్ని బట్టి పదోన్నతులు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు కమిషనర్ కృష్ణతేజ మంగళవారం అధికారుల సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. పదోన్నతులకు సీనియారిటీ జాబితా రూపొందించి కసరత్తు ప్రారంభించాలని ఎస్ఆర్‌డీఎస్ మెంబర్ సెక్రటరీ మద్దిలేటికి సూచనలిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి సిబ్బంది హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఫైబర్ నెట్‌లో 500 మంది ఉద్యోగుల తొలగింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ఫైబర్ నెట్కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను సర్కార్ తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి వైతొల్గాలంటూ ఆదేశాలు జారీ చేశారు అధికారులు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. ఈ ఉద్యోగులంతా కూడా ఫైబర్ నెట్ కార్యాలయానికి రాకుండా జీతాలు తీసుకున్న పరిస్థితి. దీనిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో జాయిన్ అయి తమ ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడ్డారు. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోవడంతో పాటు కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. ఇప్పటికీ కూడా వారే ఇంకా ఉండటంతో పాటు సిబ్బంది కూడా వారే ఉండటంతో విమర్శలు వెల్లువెత్తాయి. వైసీపీ జమానా వారే ఉండటంతో కూటమి ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయాలు కూడా అమలు కాని పరిస్థితి. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది.

# ఈ నెల 30న సింహాచలం దేవాలయంలో చందనోత్సవం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సింహాచలం దేవాలయంలో ఏప్రిల్ 30న చందనో త్సవం అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి తెలిపారు. ఈ వేడుకకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా రాను న్నట్లు ఆయన తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యా ప్తంగా అనేక ఆలయాలను పట్టించుకోలేదని, చంద నోత్సవానికి ఈసారి చిన్న పొరపాటు కూడా జరగ కుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవం ఏర్పాట్లపై ముగ్గురు మంత్రులు, అధికారులతో మంత్రి ఆనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 30న జరగనున్న చందనోత్సవానికి సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా హాజరవు తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఆయన పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. చందనోత్సవాన్ని ఈ సంవత్సరం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించబోతుంది.

# మన చంద్రన్న- అభివృద్ధి-సంక్షేమ విజనరీ పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మన చంద్రన్న అభివృద్ధి–సంక్షేమ విజనరీ పుస్తకాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరి ంచారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్ధన్ రూపొం దించిన ఈ పుస్తకాన్ని మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. చంద్రబాబు బాల్యం, విద్యాభ్యాసం, యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా పోషించిన పాత్ర, రాజకీయ అరంగ్రేటం వంటి అంశాలు చిత్రాలతో కూడిన పుస్తకాన్ని రూపొందించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సేవలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో పోషించిన పాత్రను గురించి పొందుపరిచారు.



## అంగారకుడిపై

# అద్భుత నగరం

## నిర్మాణ సన్నాహాలు చేస్తున్న అబీబో సంస్థ

## 2100 నాటికి పూర్తి చేసే అవకాశం

## వ్యవసాయానికి సైతం ఏర్పాట్లు

భూమిపై రాను రానూ జనాభా పెరుగుతుండటం, దీనికి తోడు ఎడతెరపి లేకుండా వస్తున్న ప్రకృతి విపత్తులతో ఇప్పటికే మూడొంతులున్న సముద్రాన్ని మరింత పెంచుతున్నాయి. ఇందుకు తగ్గట్టే సముద్ర మట్టాలు పెరుగుతూ భూమిని తమలోకి తీసుకుపోతున్నాయి. క్రమంగా భూమిపై మనిషి మనుగడ అగమ్యగోచరంగా తయారవుతున్న నేపథ్యంలో మరో గ్రహంపై అందరి దృష్టి పడింది. భూ వాతావరణానికి కొద్దోగొప్పో దగ్గరగా ఉన్న అంగారకుడిని ఆవాసంగా చేసుకునేందుకు చాన్నాళ్ల నుంచి శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తూ వరుసగా విజయాలను అందుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే అంగారకుడిపై ఓ మహా నగరాన్ని నిర్మించేందుకు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆర్కిటెక్ సంస్థ అబీబో సన్నాహాలు చేస్తోంది. ***2054***లో పనులు ఆరంభిస్తామని చెపుతోంది.

మరో గ్రహంపై మనం గ్రహాంతర ఆసిలా వెళ్లడమే కాదు అక్కడే స్థిర నివాసమేర్పరచుకుని జీవనం సాగించేందుకు వీలుగా ఓ మహానగర నిర్మాణానికి రంగం సిద్ధం చేసింది. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆర్కిటెక్ట్ సంస్థ అబీబో. మీరు వింటున్నది నిజమే. ఇదేదో అవాస్తవమైన ట్రిప్పీస్ట్ కలలకు మించి, సైన్స్ ఫిక్షన్ చిత్రం అనుకునేరు. కానీ ఈ కలలకు రూపం ఇచ్చేందుకు ప్రయత్నాలు ఆరంభించిన ఈ సంస్థ 20 57 నుంచి పనులు ఆరంభించి 2100 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించి తాము రూపొందించిన పలు చిత్రాలను కూడా మీడియాకు విడుదల చేసింది. ఇప్పుడు ఈ చిత్రాలు సామాజిక మీడియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని వార్తా సంస్థలకు హాట్ టాపిక్‌గా దొరికి అంతటా హల్ చల్ చేస్తున్నాయి.

### దుబాయ్‌లో ఊహలకు శ్రీకారం

దుబాయ్‌జరిగిన ప్రపంచ ప్రభుత్వ సదస్సులో 2117 నాటికి అంగారకుడిపై మొదటి నగరాన్ని నిర్మించే ప్రణాళికను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ఆవిష్కరించింది. మార్స్ 2117 ప్రాజెక్ట్ దీర్ఘకాలిక ప్రాజెక్ట్ అని దుబాయ్ పాలకుడు మరియు యుఎఇ ఉపాధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అని చెప్పుకొచ్చారు. మానవ ఆశయాలకు పరిమితులు లేవు, ప్రస్తుత శతాబ్దంలో శాస్త్రీయ పురోగతులను ఎవరు పరిశీలిస్తారో వారు మానవ సామర్థ్యాలు అతి ముఖ్యమైన మానవ కలను సాకారం చేయగలరని నమ్ముతారు. భవిష్యత్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు యుఎఇ అంతరిక్ష శాస్త్రాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వివరించింది. ఈ దేశవ్యాప్త విద్యా దృష్టి మధ్య ప్రాచ్య దేశ పౌరులకు ఇంటర్ ప్లానెటరీ ట్రావెల్ మరియు స్పేస్ కాలనైజేషన్ను రియాలిటీ చేయాలని భావిస్తుంది. ఈ సమయంలో, యుఎఇ వర్చువల్ రియాలిటీలో సిటీ ఆఫ్ విజ్డమ్ అనే కాన్సెప్ట్ సిటీని ప్రదర్శించింది, ఇది అంతరిక్ష ప్రయాణాల గురించి ప్రభుత్వ ఆశలను హైలైట్ చేసింది అని సిఎన్బిసి నివేదించింది. ఇం దుకు తగినట్టే అబీబో సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

### చికాగో అంత నగరం

నగరం చికాగో యొక్క పరిమాణం. దీని జనాభా 600, 000, అని ప్రపంచ ప్రభుత్వ సదస్సులో శాస్త్రీయ మరియు పరిశోధనా కమిటీ మేనేజర్ సయీద్ అల్ గెర్గావి సిఎన్బిసికి చెప్పారు. ఇదే స్థాయిలో జనాభాకు సరిపడేలా నువా నగర నిర్మాణం ఉంటుందని అబీబో సంస్థ ప్రతినిధులు చెప్పారు. అంగారక గ్రహం పై అడుగు పెడితే మనం మరో అన్యదేశ ద్వీపానికి వెళ్లినట్టు అనిపిస్తుంది. అయితే మనకు పూర్తి స్థాయి రాకెట్ ప్రయోగ గతి మరో 25 ఏళ్లకు గానీ పూర్తి కాదనిపిస్తున్నందునే అప్పటి నుంచి పనులు ఆరంభిస్తాం. ప్రతి ఒక్కరూ మొదట వెళ్ళలేరు, అప్పుడు మనకు రాకెట్ టెక్ యొక్క పురోగతి లభిస్తుంది, ఇది ప్రజలను సులభంగా అక్కడికి తరలించేలా చేస్తుంది, తరువాత ఆక్సిజన్ టెక్ యొక్క పురోగతి మరింత భూమిగా మారుతుంది ఇలా, ఇది ప్రజలను ప్రోత్సహిస్తుందన్నారుతద్వారా భూమిపై క్రమ క్రమంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించుకో వచ్చున్నారు.

### నువాతో సహా నాలుగు నగరాలు

మార్స్‌పై రాజధాని నగరం నువాతో పాటు.. మరో నాలుగు నగరాల నిర్మాణం కోసం ఒక డిజైన్ను ఆవిష్కరించింది. నువా పని చేసే నగరంగా ఉంటుంది. ఇక్కడ కార్యాలయాలు, గృహాలు, పచ్చని ప్రదేశాలను కలిగి ఉంటుంది. మార్స్లో ఉండే వాతావరణం నుండి అక్కడ నివసించే వారిని కాపాడేందుకు రాజధాని నువాను ఒక కొండ ప్రాంతంవైపు నిర్మిస్తారు. అంగారక గ్రహంపై ఆక్సిజన్ మొక్కల ద్వారా ఉత్పత్తి చేస్తారు. ఆహారం 90 శాతం మొక్కల ఆధారితమైనది ఉత్పత్తి చేశారు. అలాగే విద్యుత్‌ను సౌర ఫలకాల ద్వారా ఉత్పత్తి చేస్తారు. 2, నీరు మార్స్ ఉపరితలంపై సులభంగా లభిస్తాయి. ది మార్స్ సొసైటీ మరియు సోనెట్ నెట్వర్క్‌తో కలిసి సుస్థిరత-కేంద్రీకృత మార్స్ సిటీ ప్రాజెక్ట్ కోసం పూర్తిగా శాస్త్రీయంగా పరిశోధించి డిజైన్ అభివృద్ధి చేసినట్టు సదరు సంస్థ ప్రతినిధులు చెపుతున్నారు.



### ఇతర దేశాలతో కలిసి

2117 నాటికి యుఎఇ ఇతర దేశాలతో కలిసి అంగారక గ్రహంపై తన నగరాన్ని విజయవంతంగా రూపొందించడానికి ఆధారపడి ఉంటుందని అల్ గెర్గావి అన్నారు, ప్రస్తుత ప్రణాళిక ఇతర దేశాలపై కేంద్రీదృతమై ప్రతి సంవత్సరం ఒక ఒప్పందంలో సంతకం చేస్తూ ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటుంది. భూమిపై, మేము ఎక్కువగా పెట్టుబడిదారీ వ్యవస్థపై ఆధారపడి ఉన్నాము అని అల్ గెర్గావి సిఎన్బిసికి చెప్పారు. ఖచ్చితంగా మనకు పెట్టుబడిదారీ అంశాలు ఉంటాయి. కానీ మేము అంగారక గ్రహం యొక్క అవసరాలకు మరియు పర్యావరణానికి సరిపోయే ప్రత్యేకమైనదాన్ని సృష్టించాల్సిన అవసరం ఉంది. అంగారక గ్రహంపై సగటు ఉష్ణోగ్రత -81 డిగ్రీల ఫారెన్‌హీట్, కాబట్టి ఇది ఖచ్చితంగా నివాసయోగ్యం కాని వాతావరణం. కానీ దీనిని అధిగమించేలా 2014లో ప్రారంభించిన యుఎఇ యొక్క అంతరిక్ష కార్యక్ర మంఫ్రెంచ్-బ్రిటిష్ అంతరిక్ష కార్యక్రమాలతో భాగస్వామ్యం చేస్తూ హోప్ టు మార్స్ అనే మానవరహిత విశ్లేషణలను 2021 నాటికి అందించాలని యోచిస్తోందని వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది. దీనిని గత నెలలో ఆన్ ట్రాక్ గా వర్ణించినట్టు పేర్కొనటం విశేషం. నివాసయోగ్యం కోసం నిర్మించే భవనాలనకు ఇన్సులేటింగ్ పదార్థాన్ని చేర్చడం వల్ల సూర్యరశ్మి నుండి వేడిని నిరోధించడం చేస్తుంది. అంగారక గ్రహం చాలా సన్నని వాతావరణాన్ని కలిగి ఉంటుంది, తద్వారా ఉష్ణ బదిలీ చాలా నెమ్మదిగా జరుగుతుంది, కాబట్టి బయోడోమ్ యొక్క ఇన్సులేట్ గోడల ద్వారా ప్రవేశించే ఏదైనా వేడి కొంతకాలం చుట్టూ వేలాడుతుంది. నీటితో నిండిన రెండు స్పష్టమైన పొరలను వినియోగించుకుని అక్వేరియంలా అంగారక గ్రహంపై అసాధారణమైన ఎయిర్ కండిషనింగ్‌ను పెంచేలా కాంతిని అనుమతించే రూపకల్పనకు సదరు డిజైన్ సంస్థ ఆలోచిస్తోంది

### 2054లో పనులు ఆరంభం

ఈ నగర నిర్మాణం 2054 లోనే ప్రారంభమై.. 2100 నాటికి పూర్తవుతుంది. ఆ సమయం నాటికి అంగారక గ్రహంపై మొదటి బ్యాచ్ వెళుతుంది అని ఆర్కిటెక్చర్ స్టూడియో వ్యవస్థాపకుడు అల్ఫ్రెడో మునోజ్ తెలిపారు.

**- శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్**







సూర్య స్పోర్ట్స్

# ఢిల్లీ క్యాపిటల్స్ 'సూపర్' విక్టరీ







ఐపీఎల్-2025లో వరుసగా రెండో మ్యాచ్ అభిమానులను ఆఖరి వరకు మునివేళ్లపై నిలబెట్టింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్తాన్ రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్ సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. ఈ ఉత్కంఠపోరులో ఢిల్లీ విజయం సాధించింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్తాన్ రాయల్స్ వికెట్ నష్టానికి 11 పరుగులు చేసింది.

మిచిల్ స్టార్క్ బౌలింగ్ చేసిన సూపర్ ఓవర్‌లో హెట్‌మైర్(5), రియాన్ పరాగ్(4) రాణించారు. అనంతరం 12 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ కేవలం మూడు బంతుల్లోనే చేధించి విజయాన్ని అందుకుంది. రాజస్తాన్ తరపున సూపర్ ఓవర్ వేసిన సందీప్ శర్మ బౌలింగ్‌లోకేఎల్ రాహుల్ 7 పరుగులు చేయగా.. స్టబ్స్ సిక్సర్ కొట్టి తన జట్టును విజయతీరాలకు చేర్చాడు.

ఈ మ్యాచ్‌లో  ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఢ్లీ బ్యాటర్లలో అభిషేక్ పోరెల్(49) టాప్ స్కోరర్‌గా నిలవగా.. రాహుల్(38), స్టబ్స్(34), అక్షర్ పటేల్(34) రాణించారు. అనంతరం లక్ష్య చేధనలో రాజస్తాన్ కూడా 4 వికెట్లు కోల్పోయి సరిగ్గా 188 పరుగులు చేసింది.  ఆఖరి ఓవర్‌లో రాజస్తాన్ విజయానికి 9 పరుగులు అవసరమవ్వగా.. మిచిల్ స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 8 పరుగులిచ్చాడు. దీంతో మ్యాచ్ టై అయింది. ఈ క్రమంలో మ్యాచ్ ఫలితాన్ని తేల్చుడానికి అంపైర్లు సూపర్ ఓవర్‌ను నిర్వహించనున్నారు. ఈ సూపర్ ఓవర్‌లో ఢిల్లీనే పై చేయి సాధించింది.

**చెలరేగిన యశస్వి, నితీశ్**

189 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు రాజస్థాన్.. జైశ్వాల్ (51), సంజు శాంసన్ (31) మంచి శుభారంభం ఇచ్చారు. అయితే శాంసన్ రిటైర్డ్ హర్ట్ కావడంతో వచ్చిన రియాన్ పరాగ్ (8) స్వల్ప స్కోర్‌కు పెవిలియన్ చేరాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన నితీశ్ రాణా (51)తో జట్టు కట్టిన జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఇద్దరు బ్యాటర్లు బౌండరీలతో విరుచుకుపడ్డారు. ఈక్రమంలో 112 పరుగుల వద్ద జైస్వాల్ ఔటైనప్పటికీ నితీశ్ దూకుడుగా ఆడాడు. 161 పరుగుల వద్ద మూడో వికెట్‌గా నితీశ్ పెవిలియన్ చేరాడు. చివరి రెండు ఓవర్లలో ఆ జట్టు విజయానికి 23 పరుగులు అవసరం కాగా 19వ ఓవర్లో 14 పరుగులు వచ్చాయి. దీంతో సమీకరణం 6 బంతుల్లో 9 పరుగులుగా మారింది. చివరి ఓవర్లో స్టార్ 8 పరుగులే ఇవ్వడంతో మ్యాచ్ టై అయింది.





## రియాన్ పరాగ్ అరుదైన ఫీట్.. తొలి రాజస్తాన్ ప్లేయర్‌గా



టీమిండియా ఆల్‌రౌండర్, రాజస్తాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ రియాన్ పరాగ్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ తరపున అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ప్లేయర్‌గా పరాగ్ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్-2025లో భాగంగా అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో అభిషేక్ పోరెల్ క్యాచ్‌ను అందుకున్న పరాగ్.. ఈ అరుదైన ఫీట్‌ను తన పేరిట లిఖించుకున్నాడు.

రియాన్ పరాగ్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో రాజస్తాన్ తరపున 41 క్యాచ్‌లు అందుకున్నాడు. ఇంతకుముందు ఈ రికార్డు టీమిండియా వెటరన్ అజింక్య రహానే పేరిట ఉండేది. రహానే రాయల్స్ తరపున 40 క్యాచ్‌లు అందుకున్నాడు. తాజా మ్యాచ్‌తో రహానే రికార్డును పరాగ్ బ్రేక్ చేశాడు. కాగా రియాన్ అతి తక్కువ సమయంలోనే రాజస్థాన్ రాయల్స్ జట్టులో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు.

బ్యాట్‌తోనే కాకుండా బౌలింగ్, ఫీల్డింగ్‌లో కూడా తనవంతు పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో అభిషేక్ పోరెల్(49) టాప్ స్కోరర్‌గా నిలవగా.. రాహుల్(38), స్టబ్స్(34), అక్షర్ పటేల్(34) రాణించారు. రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్ రెండు వికెట్లు పడగొట్టగా.. తీక్షణ, హసరంగ తలా వికెట్ సాధించారు.

## చరిత్ర సృష్టించిన చాహల్.. తొలి బౌలర్‌గా రికార్డు



ఐపీఎల్-2025లో టీమిండియా వెటరన్, పంజాబ్ కింగ్స్ స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు తన ఫామ్‌ను అందుకున్నాడు. ఈ మెగా ఈవెంట్‌లో భాగంగా ముల్లాన్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చాహల్ అద్భుతం చేశాడు. తన స్పిన్ మాయాజాలంతో పంజాబ్ కింగ్స్‌కు చారిత్రత్మక విజయాన్ని చాహల్ అందించాడు.

ఓటమి తప్పదనుకున్న చోట చాహల్ తన బౌలింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. అతడు 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. ఫలితంగా 112 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకుని పంజాబ్ కింగ్స్ చరిత్ర సృష్టించింది. ఐపీఎల్‌లో అత్యల్ప స్కోరును డిఫెండ్ చేసిన జట్టుగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన చాహల్ ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

**నరైన్ రికార్డు సమం..** ఐపీఎల్‌లో అత్యధిక సార్లు 4 వికెట్ల హాల్ సాధించిన బౌలర్‌గా సునీల్ నరైన్ రికార్డును చాహల్ సమం చేశాడు. ఇది చాహల్‌కు ఎనిమిదివ 4 వికెట్ల హాల్. నరైన్ కూడా సరిగ్గా  8 సార్లు 4 వికెట్లు సాధించాడు. అయితే ఈ ఫీట్ సాధించిన తొలి ఇండియన్ బౌలర్ మాత్రం చాహలే కావడం గమనార్హం. అదే విధంగా ఐపీఎల్‌లో కేకేఆర్‌పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా యుజీ నిలిచాడు. చాహల్ ఇప్పటివరకు కేకేఆర్‌పై 23 మ్యాచ్‌ల్లో 7.96 ఎకానమీ రేటుతో 33 వికెట్లు పడగొట్టాడు. ఇంతకుముందు ఈ రికార్డు భువనేశ్వర్ కుమార్(32) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో భువీ అల్‌టైమ్ రికార్డును యుజీ బ్రేక్ చేశాడు. కాగా ఐపీఎల్‌లో లీడింగ్ వికెట్ టేకర్ చాహల్ (211) లీడింగ్ వికెట్ టేకర్ కొనసాగుతున్నాడు.

సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
గురువారం
17 ఏప్రిల్ 2025



# సూర్య సినిమా

## "45" టీజర్ లాంచ్, త్వరలో థియేట్రికల్ రిలీజ్

శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "45". ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్ బ్యానర్ పై శ్రీమతి. ఉమా రమేష్ రెడ్డి, ఎం. రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా "45" సినిమాతో దర్శకుడిగా మారు తున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవు తోంది. ఈ సినిమా టీజర్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత



ఎం.రమేష్ రెడ్డి మాట్లాడుతూ - మా 45 మూవీ టీజర్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమాను మేమంతా ఇష్టపడి, కష్టపడి చేశాం. మీ సపోర్ట్ మా మూవీకి కావాలి. ఇలాంటి కాన్సెప్ట్ సినిమా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటిదాకా రాలేదని చెప్పగలను. ఇప్పుడున్న సామాజిక పరిస్థితులకు 45 లాంటి మూవీ కావాలి. సనాతన ధర్మం గురించి ఈ చిత్రంలో అంశాలుంటాయి. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ తో 45 మూవీ ఆకట్టుకుంటుంది. ట్రైలర్ లాంఛ్‌లో మా మూవీ గురించి మరింత వివరంగా మాట్లాడుతాను. అన్నారు. దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ - 45 మూవీని శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టితో చేయడం సంతోషంగా ఉంది. శివరాజ్ కుమార్‌కి కథ చెప్పినప్పుడు ఈ సినిమాకు నువ్వే డైరెక్షన్ చేయి అని ఎంకరేజ్ చేశారు. ఆయన మాటతోనే ఈ సినిమాకు దర్శకత్వం చేసే కాన్ఫిడెన్స్ వచ్చింది. శివరాజ్ కుమార్ ఈ సిని మాలో ఒక కొత్త తరహా పాత్రలో కనిపిస్తారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకున్నా, ఎంతో సపోర్ట్ చేసి సినిమాలో నటించారు. ఉపేంద్రని ఎలాంటి పాత్రలోనైనా డైరెక్టర్స్ చూపించగలరు. ఆయన దర్శకులకే దర్శకుడు. 45 మూవీని మూవీని ముందుగా సీజీ, డైలాగ్స్, బీజీఎంతో సహా విజువలైజ్ చేసి, ఆ తర్వాత షూటింగ్ చేశాం అన్నారు.

## కొత్త ఎ.ఐ. కంపెనీని లాంచ్ చేసిన దిల్ రాజు



ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు క్వాంటం ఎ.ఐ. గ్లోబల్‌తో చేతులు కలిపి కొత్త AI ప్రోడక్ట్ కంపెనీని ప్రారంభిం చారు. ఈ కంపెనీ సినిమాలు, ఎంటర్టైమెంట్ ఇండస్ట్రీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆర్టిఫిషియల్ ఇంటె ల్జెన్స్‌ని ఉపయోగించి స్మార్ట్ టూల్స్ రూపొందించడంపై దృష్టి పెడుతుంది. ఎ.ఐ.ఆధారిత సాధనాలు అందించడం ద్వారా కంటెంట్ క్రియేటర్స్, స్టూడియోలు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు సహాయం చేయడం, స్క్రిప్ డెవలప్మెంట్, ప్రీ విజువలైజేష్, ఎడిటింగ్, ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే క్రియేట్ ప్రోసస్ లో ప్రతి భాగానికి మద్దతు ఇవ్వడం దీని లక్ష్యం, ఆటోమేషన్, స్మార్ట్ ఎ.ఐ. ఉపయోగించడం ద్వారా, ఈ కొత్త వెంచర్ కథలను సృష్టిండం, ఆస్వాదిండం విప్లవాత్మక మార్పుకు నాంది కానుంది. కంపెనీ పేరు, ప్రొడక్ట్స్ లిస్టు, లాంచ్ వివరాలు మే 4, 2025న తెలిజేస్తారు.

## కొత్త శకానికి నాంది పలుకుతూ 'బిల్లా రంగ బాషా' షూటింగ్

వన్ అండ్ ఓన్లీ సూపర్‌స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్ హీరోగా, విజనరీ అనుప్ భండారి దర్శకత్వం వహించిన ఈ చిత్రం, 2209 ఎ.డి. ఫ్యూచర్ లో సెట్ చేయబడిన ఇంతకు ముందెన్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించనుంది. గ్రాండ్ స్కేల్‌లో బిల్లా రంగ బాషా భారతీయ సినిమా నుంచి సైన్స్ ఫిక్షన్ కథ చెప్పడంలో ఒక అడ్వంచర్ జర్నీని సూచిస్తోంది. బ్లాక్‌బస్టర్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్ కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాణంలో అద్భుతమైన స్టార్ పవర్, టెక్నికల్ వాల్యూస్‌లో ఈ సినిమా న్యూ బెంచ్ మార్క్ ని క్రియేట్ చేయనుంది. కాన్సెప్ట్ వీడియో, లోగో రివీల్‌కు వచ్చిన అద్భుతమైన స్పందన తర్వాత ఈ గ్రేట్ విజన్ ని స్క్రీన్ పైకి తీసుకురావడానికి టీం సిద్ధమౌతోంది.



## ఓజీ ఫస్ట్‌సింగిల్ అప్‌డేట్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. వాటిలో ఒకటి హరిహర వీరమల్లు, రెండోది ఓజి. ఈ సినిమాలకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్స్ లేకపోయినా సినిమాలపై హైప్ మాత్రం నెక్స్ట్ లెవెల్ లో ఉంది. ఈ రెండు సినిమాల్లో ముందుగా రిలీజయ్యేది హరిహర వీరమల్లు అని తెలిసినప్పటికీ ఫ్యాన్స్ మాత్రం ఓజి గురించే ఎక్కువ ఆలోచిస్తూ, దాని అప్‌డేట్స్ గురించి అడుగుతున్నారు. ఇదిలా ఉంటే ఓజి అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎలా అయితే వెయిట్ చేస్తున్నారో, పవన్ కళ్యాణ్ డేట్స్ కోసం ఓజి మేకర్స్ కూడా అలానే వెయిట్ చేస్తున్నారు. పవన్ ఎప్పుడు డేట్స్ ఇస్తే అప్పుడు సినిమా షూటింగ్ ను మొదలుపెట్టి త్వరగా పూర్తి చేయాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్ ఓజి గురించి మాట్లాడాడు. ఈ సందర్భంగా ఓజి మూవీకి సంబంధించిన ఫస్ట్ సింగిల్ పై క్లారిటీ ఇచ్చాడు తమన్. ఫైర్ స్టార్మ్ పేరుతో రానున్న మొదటి పాట ఇప్పటికే రెడీ అయిందని, కోలీవుడ్ హీరో శింబు ఈ పాటను పాడాడని తెలిపాడు. ఓజి మూవీ షూటింగ్ తిరిగి స్టార్ట్ అయిన తర్వాత ఈ ఫస్ట్ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్టు చెప్పిన తమన్, ఆ సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఆల్రెడీ టీజర్ లో చూపించిన చిన్న బిట్ సంచలనాలను సృష్టించిన సంగతి తెలిసిందేనన్నాడు తమన్.

## హీరోలతో సమాన పారితోషికం ఎందుకు ఉండదు?



ఏ ఇండస్ట్రీ అయినా సరే హీరోయిన్లు హీరోలతో సమానంగా పనిచేస్తారు. కానీ పారితోషికం విషయం వచ్చేసరికి మాత్రం ఇద్దరి మధ్య చాలా వ్యత్యాసాన్ని చూపిస్తున్నారు. దీనికి సంబంధించి కొంతమంది కథానాయికలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. హీరోలతో సమానంగా పనిచేసినప్పుడు రెమ్యూనరేసన్ విషయం వచ్చేసరికి ఎందుకని అలా తేడా చూపిస్తున్నారు అనే అంశం ప్రస్తుతం అంతటా హాట్ టాపిక్‌గా మారింది. కొన్ని కొన్ని సన్నివేశాల్లో హీరోలకంటేకూడా హీరోయిన్లు ఎక్కువగా చేయాల్సి వస్తుంది. అయినప్పటికీ వారికి సరైన పారితోషిక గుర్తింపు ఉండదు. ఓ టీ.వీ. షోలో 'తలాష్' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా బాలీవుడ్ స్టార్స్ ఈ విషయం పై చర్చించుకున్నారు. స్టార్ హీరోయిన్స్ రాణిముఖర్జీ, కరీనాకపూర్‌ఖాన్ ఇదే విషయంపై అసహనం వ్యక్తం చేశారు. మేము కూడా హీరోలతో సమానంగా పని చేసినప్పటికీ దానికి తగిన పారితోషికం లభించడం లేదన్నారు. దీనికి ధీటుగా వెంటనే పర్‌ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్ సమాధానమిచ్చారు. సినీ ఇండస్ట్రీ విషయానికి వచ్చేసరికి సమానత్వం అనేది. మగ.. ఆడ అని కాదు. ప్రేక్షకదేవుళ్ళని ఎవరైతే ఎక్కువగా థియేటర్లకి రప్పించగలరో వారికి ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుందని ఆయన చెప్పకనే చెప్పారు. దాన్ని అనుసరించుకుని నిర్మాతలు పారితోషం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

అదే విధంగా సమంత రూత్ ప్రభు కూడా ఇటీవలె ఓ పాడ్ కాస్ట్‌కు హాజరైన ఈమె నటీనటుల మధ్య పారితోషికం వ్యత్యాసం గురించి మాట్లాడింది. ఈమె కూడా హీరో.. హీరోయిన్ల మధ్య రెమ్యూనరేషన్ వ్యత్యాసం గురించి అసహనం వ్యక్తం చేసినప్పటికీ కొన్ని విషయాలను తాను అంగీకరిస్తున్నట్లు కూడా తెలిపింది. ప్రేక్షకులని థియేటర్‌కు రప్పించగల విషయాలును తాను ఒప్పుకుంటున్నట్లు తెలిపింది.

**సమానత్వం...** ఇక కొన్ని చిత్రాల్లో హీరో హీరోయిన్‌కు సమాన ప్రాధాన్యత ఉన్నప్పటికీ పారితోషికం విషయం వచ్చేసరికి సమానత్వం ఉండేది కాదు. అదెందుకో ఇప్పటికీ చాలా మంది హీరోయిన్లు అర్థం కాదు అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓస్టార్ హీరో సినిమా విడుదలవుతుంది అంటే ఆ చిత్ర కాథాంశం గురించి ప్రేక్షకుడు ఆలోచించడు. కేవలం ఆ హీరో కోసం థియేటర్‌కు వెళ్ళి సినిమాని చూసి హిట్ చేసిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. అలా ఓ హీరోయిన్ సినిమా విడుదలయితే. అది ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ హీరోలకు బాక్సాఫీస్ వద్ద వచ్చినంత కలెక్షన్లు హీరోయిన్లకురావు. అంతేకాక ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే సత్తా స్టార్ హీరోలకు ఉన్నంతగా ఎంత పెద్ద స్టార్ హీరోయిన్ అయినప్పటికీ అది అసాధ్యమనే తెలపాలి.

## గ్రిపింగ్ క్రైమ్-కామెడీ ఎంటర్‌టైనర్ 'చౌర్య పాఠం'



బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్యపాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. కారణాలు ఏమైనా ఈ మధ్యకాలంలో ఆడియన్స్ థియేటర్స్ రావడం తగ్గింది. ఇలాంటి సమయంలో అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే. అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి.

## 'మధురం' ట్రైలర్ విడుదల చేసిన మాస్ డైరెక్టర్

హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను సక్సెస్ ఫుల్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ విడుదల చేశారు. అనంతరం డైరెక్టర్ వీవీ వినాయక్ మాట్లాడుతూ "ట్రైలర్ చాలా ప్లెజెంట్‌గా ఉంది. మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో బంగార్రాజు ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ మధురం చిత్రం మధురమైన విజయం సాధించి హీరోగా ఉదయ్ రాజ్‌కి, దర్శకుడిగా రాజేష్‌కి, మంచి భవిష్యత్తు రావాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్" అని చెప్పారు. ఈ సందర్భంగా సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ "మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్ కి ధన్యవాదాలు. ఆయన సపోర్ట్ మర్చిపోలేనిది. ఇక ఈ సినిమా పూర్తి చేయడానికి బంగార్రాజు చాలా సపోర్ట్ చేశారు. బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా మంచి అవుట్‌పుట్ రావాలనుకున్నారు. డైరెక్టర్ రాజేష్ వెరీ హార్డ్ వర్కర్. నైంటీస్ కథ కావడంతో చాలా కేర్ తీసుకుని రూపొందించారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. డీవోపీ మనోహర్ చక్కని విజువల్స్ ఇచ్చారు. ఈ చిత్రం ఆడియెన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది"అని చెప్పారు. దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ "ఈ కథను ఎంత బాగా రాసుకున్నానో.. అంతే చక్కని టీమ్ కుదిరింది. హీరో ఉదయ్, హీరోయిన్ వైష్ణవి చాలా బాగా నటించారు. కెమెరామేన్ మనోహర్ మంచి విజువల్స్ అందించారు. వెంకీ వీణ సంగీతం అందర్నీ అలరిస్తుంది. ప్రొడ్యూసర్ బంగార్రాజు చేసిన సపోర్ట్‌తో బెస్ట్ అవుట్‌పుట్ వచ్చింది.




## 'జగమెరిగిన సత్యం' ట్రైలర్



అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు. అవినాష్ వర్మ ఆద్య రెడ్డి, నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు యూనిట్. ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ... జగమెరిగిన సత్యం ఒక ఫీల్ గుడ్ మూవీ, మా నిర్మాత భాస్కర్ మంచి చిత్రాలు చెయ్యాలి, డైరెక్టర్ తిరుపతి ఆశయం ఈ సినిమాతో నెరవేరాలని కోరుకుంటున్నాను, హీరో అవినాష్ కు నటుడిగా మంచి గుర్తింపు రావాలని అన్నారు. హీరో అవినాష్ మాట్లాడుతూ... మీడియా అందరికి ధన్యవాదాలు, ట్రైలర్ అందరికీ నచ్చింది, సినిమా కూడా మీరు నచ్చుతుంది అనుకుంటున్నాము, ఈ కథను నమ్మి నిర్మాత భాస్కర్ ఖర్చుకు రాజీ పడకుండా నిర్మించారు, మహారాష్ట్ర తెలంగాణ బాడర్ లో జరిగే కథ ఇది, స్లాగ్ కూడా కొత్తగా ఉంటుంది, ఎమోషనల్ సెంటిమెంటల్ సినిమాగా జగమెరి చిన సత్యం ఏప్రిల్ 18న విడుదల కాబోతోంది అన్నారు. దర్శకుడు తిరుపతి పాలె మాట్లా డుతూ... నన్ను నమ్మి నాతో ఈ సినిమా చెయ్యడానికి ముందుకు వచ్చిన నిర్మాత భాస్కర్ కి ధన్యవాదాలు, ట్రైలర్ బాగుంది అంటున్నారు, సినిమా కూడా అదే తరహాలో ఉంటుంది, సురేష్ బొబ్బిలి సంగీతం సినిమాకు మరింత ప్లస్ అవుతుంది, షోయబ్ కెమెరా వర్క్ బాగుందని అందరూ అంటున్నారు. ఒక మంచి సినిమాతో మీ ముందుకు ఎప్రిల్ 18న వస్తున్నాను మమ్మల్ని ఆశీర్వదించండి అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044